ఇంటికి ఇద్దరు జ్వర పీడితులు

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని తెల్లపల్లి గ్రామం చిన్న గుంపులో ఇంటికి ఇద్దరు జ్వరంతో గత కొద్దిరోజులుగా బాధపడు తున్నారు. గత కొన్ని ఏళ్ల క్రితం ఆ ప్రాంతానికి వచ్చి వలస గిరిజనులుగా 19 కుటుంబాలు అక్కడ జీవిస్తున్నాయి. వారిలో 11 కుటుంబాలు ఇంటికి ఇద్దరు జ్వరాలతో మంచానికి పరిమిత మయ్యారు. మండలంలోని ప్రభుత్వ వైద్యశాలకు దూరంగా ఉన్న వారికి సరైన వైద్య సదుపాయం లేక ఇబ్బందులు పడుతున్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు చేయండి : కొద్దిరోజులుగా ఊరంతా జ్వరాలతో బాధపడుతున్న ఆ గ్రామంలో వెంటనే వైద్య శిబిరం ఏర్పాటు చేసి, పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వాలని సీపీఐ నాయకులు కారం దారయ్య, బాడిశ రాము స్థానిక వైద్యుల్ని కోరారు.

విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలు

నేడు పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - ఉండి : ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది అంత పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ సునంద డాక్టర్ బెన్నీ శామ్యూల్ పిలుపునిచ్చారు. పిల్లల నిండు జీవితానికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలను వేయించుకోవాలని సునంద శ్యామ్యూల్ పేర్కొన్నారు. ఉండి పిహెచ్సి పరిధిలో 3,411మంది పిల్లలు, ఎండగండి పిహెచ్సి పరిధిలో 2,571 మంది పిల్లలు ఉన్నారన్నారు. ఉండి పరిధిలో ముగ్గురు సూపర్వైజర్లు, రెండు ట్రాన్సిట్లు, ఒక మొబైల్ క్యాంపు, ఉందన్నారు. ఎండగండి పరిధిలో నలుగురు సూపర్వైజర్లు, 43 బూతులు, ఒక మొబైల్ క్యాంపు ఉందన్నారు. ప్రతి ఇంటింటికి తిరిగి ఐదు సంవత్సరాల పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు.

పరిశుభ్రతపై క్షేత్రస్థాయిలో అవగాహన

మంత్రి పార్థసారథి

విశాలాంధ్ర -నూజివీడు : కూటమి ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గతం కన్నా తగ్గాయని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నూజివీడు మండలం మోర్సపూడి గ్రామంలో ప్రతిజ్ఞ చేయించిన రాష్ట్ర మంత్రి పార్థసారథి మాట్లాడుతూ వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణం, ప్రజలంతా శుభ్రం పాటించకపోవడం అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏటా సుమారు. రూ.30 వేల కోట్ల రూపాయలకు పైగా ప్రజారోగ్య పరిరక్షణకు ఖర్చు చేస్తుందన్నారు. వ్యాధుల మూలంగా ప్రజలు ఆర్థికంగా నష్టపోవడమే కాక, శారీరకంగా కూడా బలహీనులవుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ అజాగ్రత్తగా ఉండక శుభ్రం పాటిస్తే జబ్బులన్నీ మాయం అన్నారు. నూజివీడు నియోజక వర్గంలో శానిటేషన్ కోసం త్వరలో యంత్రాలు కొనుగోలు తద్వారా వీధుల శుభ్రం చేస్తామన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ముచ్చటించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో తహశీల్దార్ భద్రు, మండల అభివృద్ధి అధికారి, తెలుగుదేశం మండల అధ్యక్షులు శ్రీనివాస్,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

విశాలాంధ్ర - నరసాపురం : రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో గుర్రపుతూడు తొలగింపునకు చర్యలు చేపట్టామని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు అన్నారు. నియోజకవర్గంలోని నరసాపురం ప్రధాన కాలువలో గుర్రపు డెక్క తొలగిస్తున్న పనులను శనివారం అధికారులతో కలసి పరిశీలించారు. కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ గుబ్బల మర్రాజు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు తాతాజీ, నీటి సంఘం అధ్యక్షులు పెదపాటి శాంతరాజు, డీసీ వైస్ చైర్మన్ అందే రామకృష్ణ, గుబ్బల నాగరాజు, బొల్లా నారాయణ విఠల్ (చంటి), పాల రాంబాబు, చినిమిల్లి యుగంధర్‌బాబు, పంపన భగవాన్, అడబాల నాగ మురళీకృష్ణ, చెల్లబోయిన పెద్దిరాజు, యర్రంశెట్టి వేణు, దండుబోయిన నాగేశ్వరరావు, సరిహద్దుల దావీదు, కాండూరి సాయి,కొత్తపల్లి నాని, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-లింగపాలెం: అపస్మా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జరిగిన క్రీడా పోటీలలో ధర్మాజీగూడెం శ్రీవిద్య పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీ,షటిల్, హై జంప్, లాంగ్ జంప్, స్కిప్పింగ్ తదితర క్రీడలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. చింతలపూడిలో జరిగిన ఈ పోటీలలో చింతలపూడి డివిజన్లోని ప్రైవేటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. అపస్మా క్రీడలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు అపస్మా క్రీడల జిల్లా కన్వీనర్ జే.వి.ఆర్, జోనల్ ట్రెజరర్ చక్రధర్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాగర్, పాఠశాలలకు వచ్చి క్రీడల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులను అభినందించి సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సాయి సునంద, ప్రధానోపాధ్యాయులు రత్నాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

యువత క్రీస్తును ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-లింగపాలెం: యువత క్రీస్తును ఆదర్శంగా తీసుకుని మంచి నడవడిక సాగించాలని పలువురు వక్తలు ప్రసంగించారు. ధర్మాజీగూడెంలోని శ్రీ ప్రతిభ జూనియర్ మహిళా కాలేజీ,శ్రీ సాయి జూనియర్ కాలేజీలు సంయుక్తంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు క్రైస్తవ గీతాల నృత్యాలతో అలరించారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, శ్రీవిద్య,అనన్య పాఠశాలల కరస్పాండెంట్లు విశాలాంధ్ర రిపోర్టర్ ప్రసాద్,క్రైస్తవ బోధకులు దేవిడ్ క్రిస్మస్ సందేశాన్ని విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.పాఠశాల కరస్పాండెంట్ నరసింహ రావు, డైరెక్టర్ సుజాత కుమారి ప్రిన్సిపాల్ రత్న కుమార్,అధ్యాపకులు నూతలపాటి శ్రీను తదితరులు కాలేజీల ప్రతిభను ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో అతిథులందరినీ కాలేజీ యాజమాన్యం సన్మానించారు.

క్రీడలతో ఆరోగ్యం

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడలపై ఆసక్తి చూపాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు పదం వెంకటకృష్ణ సూచించారు. శుక్రవారం రాత్రి యువతకు షటిల్ బాటిల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి చూపి క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడలతో ఆరోగ్యం మెరుగుపరుచుకోవడానికి అవకాశం ఉంటుందని షటిల్ కిట్లను అందజేసినట్లు తెలిపారు. యువకులకు క్రీడలతో పాటు వారి మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. యువతకు ఏ క్రీడలో నైనా సదుపాయాలు కల్పించి వారి పురోగతికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పదం వెంకటకృష్ణ తెలిపారు.

విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- పోలవరం : డ్రగ్స్ జోలికి వెళ్లి మీ నిండు ప్రాణా లను బలి తీసుకోవద్దని, మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయిలకు వెళ్లాలని ఎక్సైజ్ సీఐ కె వీరబ్రహ్మం అన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం పోలవరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు గురించి ఆయన వివరించి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం మండలంలోని ఎల్ ఎం డి పేట గ్రామంలో సుమారు 100 లీటర్ల నాటు సారా తయారు చేయడానికి వచ్చిన బెల్లపు ఊటను ధ్వంసం చేశామని చెప్పారు. ఎస్సై జి.సునీల్ కుమార్, సిబ్బంది పి. సునీల్ కుమార్, రాజేష్, పద్మారావు, వెంకన్న బాబు ఉన్నారు.

'మార్పు' పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర - ఏలూరు: నాటుసారా తయారీదారులు ఆ పని నుండి బయటకు తీసుకువచ్చి, ప్రత్యామ్నాయ ఉపాధితో గౌరవప్రదమైన జీవితాన్ని అందించేందుకు ఉద్దేశించిన "మార్పు" కార్యక్రమం మరింత పటిష్టంగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో "మార్పు" కార్యక్రమం అమలుపై స్థానిక కలెక్టరేట్ నుండి అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాను నాటుసారారహిత జిల్లాగా రూపొందించేందుకు అధికారులు చేసిన కృషిని కలెక్టర్ అభినందించారు. ఏలూరు జిల్లాలో అమలు జరుగుతున్న "మార్పు" కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని, రాష్ట్రవ్యాప్తంగా "మార్పు" కార్యక్రమాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న దృష్ట్యా రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లాలో ఈ కార్యక్రమం అమలును పరిశీలించే అవకాశం ఉందన్నారు. జిల్లాలో నాటుసారా తయారీదారులు మళ్ళీ నాటుసారా తయారీ వృత్తిని చేపట్టకుండా, ఈ "మార్పు" శాశ్వతంగా నిలిచేలా ఉండాలని, నాటుసారా తయారీదారులు ఎంచుకున్న ప్రత్యామ్నాయ ఉపాధి ద్వారా అభివృద్ధి బాట పట్టేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో నాటు సారా తయారీ మానివేసిన 40 కుటుంబాలకు కిరాణా షాపులు ఏర్పాటు చేసుకొనుటకు, పాడి పశువుల పెంపకం వంటి స్వయం ఉపాధి పథకాలకు 31 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లించిన వారిని గుర్తించి, వారి యూనిట్ల విస్తరణకు అదనంగా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, ఎల్డిఎమ్ నీలాద్రి, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో చలి పంజా...

వణుకుతున్న ప్రజలు... పడిపోతున్న ఉష్ణోగ్రతలు

విశాలాంధ్ర - కుక్కునూరు : ఏలూరు జిల్లా కుక్కునూరు ఏజెన్సీ ప్రాంతంలో చలి పంజా విసురుతున్నది. ఇటు ఏజెన్సీ ప్రాంతాలతో పాటు అటు మైదాన ప్రాంతాల్లోనూ ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. ఓ వైపు మంచు ప్రభావం మరోవైపు చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. సాయంత్రం 4 గంటల నుంచే కుక్కునూరు ఏజెన్సీలో చలి ప్రభావం బాగా కనిపిస్తుంది. కాగా ఉదయం 9 గంటల వరకు మంచు కురుస్తుంది.పగలు కూడా చలి ఉండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.ఉదయం కురిసే మంచుతో రోడ్డు కనపడక ప్రమాదం సంభవించవచ్చుని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.రాబోయే ఐదు రోజుల పాటు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు శ్వాశ కోశ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వేడి దుస్తులు ధరించాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మంచు కురుస్తున్నందున వాహన దారులు ప్రయాణాల్లో జాగ్రత్త వహించడం అవసరం అని డాక్టర్లు వెల్లడిస్తున్నారు.

జిల్లాను స్వచ్ఛ పశ్చిమగా నిలపాలి

శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు



విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్రంలోనే మొట్టమొదటి స్థానంలో పశ్చిమను స్వచ్ఛ జిల్లాగా నిలిపేందుకు ప్రజలు, యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు తెలిపారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యావరణంలో అవకాశాలు అనే థీమ్‌తో మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో భీమవరం విష్ణు కాలేజీ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో, భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మాట్లాడుతూ ప్రతి గ్రామం, ప్రతి పట్టణం మంచి పర్యావరణంతో నివాసయోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా స్వచ్ఛతపై ముందుకు కదలాలన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చెత్త నిర్వహణ సక్రమంగా చేపట్టకపోతే మన జిల్లానే కాదు, ప్రపంచం మొత్తం పెద్ద ప్రమాదంలో పడుతుందన్నారు. తొలుత ఉప సభాపతి, జిల్లా కలెక్టర్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాకు కేటాయించిన ఎనిమిది చెత్త సేకరణ ట్రక్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు. రూ.3.30 లక్షల విలువ కలిగిన ఒక్కొక్క ఆటోను ఏడు నియోజకవర్గాలలోని నరసాపురం వేములదీవి వెస్ట్, పేరుపాలెం సౌత్, భీమవరం లోసరి, ఉండి దొండనపూడి, తాడేపల్లిగూడెం మాధవరం, ఆచంట వల్లూరు, పాలకొల్లు పాలకొల్లు రూరల్, తణుకు తేతలి పంచాయతీలకు కేటాయించారు, అనంతరం పలువురు విద్యార్థులు ప్రదర్శించిన పర్యావరణహిత ఆవిష్కరణలను స్వయంగా పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, భీమవరం ఆర్డీవో అండ్ మున్సిపాలిటీ స్పెషలాఫీసర్ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రారెడ్డి, డిపిఓ ఎం. రామ్నాథ్ రెడ్డి, విష్ణు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ జిల్లా కోఆర్డినేటర్ పి.రోహిత్, మున్సిపాలిటీ సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, ఎంహెచ్ఓ ఆర్.సోమశేఖర్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పవన్‌కు స్వాగతం

ఎమ్మెల్యే బాలరాజు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : పెరవలి మండలంలోని అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ పనులకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ తో నియోజకవర్గ అభివృద్ధిని తెలియజేసినట్లు చెప్పారు. ఎంతో ఆప్యాయంగా పవన్ కళ్యాణ్ పలకరించినట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించడంలో అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.

డిప్యూటీ సీఎం పవన్‌ను కలిసిన ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర - నిడమర్రు: జలధార వాటర్ గ్రిడ్ పనులు శంకుస్థాపన కోసం శనివారం పెరవలి చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి ఉంగుటూరు నియోజకవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.

సాధికారతకు సమాచార హక్కుచట్టం

జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో శనివారం సమాచార హక్కు చట్టానికి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అవగాహన ర్యాలీకి జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు 12వ తేదీ 2005లో అమలులోకి వచ్చిన సమాచార హక్కు చట్టానికి 20 సంవత్సరాలు పూర్తి అయ్యాయని, ఈ చట్టంపై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కల్పించవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సమాచార హక్కు చట్టం చారిత్రాత్మక చట్టం అని, ప్రజలందరికీ ప్రభుత్వం, వివిధ శాఖల నుండి వారికి అవసరమైన సమాచారాన్ని పొందడానికి చట్టపరమైన హక్కు ఈ సమాచార హక్కుచట్టం కల్పించిందని అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెరిగిన కారణంగా ఎక్కువ మంది చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యన్.వి.నాంచారయ్య, సూపరింటెండెంట్లు, రెవెన్యూ వివిధ విభాగాలు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయంలో మూడో శనివారం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జంగారెడ్డి గూడెం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి రమణ తో పాటు కూటమి నాయకులతో పాటు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు రామచంద్ర రాజు, వలవల తాతాజీ, రమాదేవి , జంగారెడ్డిగూడెం పట్టణ టిడిపి అధ్యక్షుడు కొండ్రెడ్డి కిషోర్, పరిమి సత్తిపండు, పెనుమర్తి రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పోరాట ఫలితం...

అశోక్‌నగర్‌లో విద్యుత్ కాంతులు



విశాలాంధ్ర - కొయ్యలగూడెం : భారత కమ్యూనిస్టుపార్టీ పోరాట ఫలితంగా కొయ్యలగూడెం, అశోక్ నగర్ గ్రామ శివారున గత వైసీపీ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇచ్చిన జగనన్న లేఅవుట్లలో విద్యుత్ కాంతులు మెరిశాయి. ఆ కాలనీలో వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో కాలనీవాసులు సీపీఐని ఆశ్రయించగా కొయ్యలగూడెం మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు పార్టీ శ్రేణులతో కలిసి పట్టు వీడని విక్రమార్కుడిలా కాలనీలో ఉన్న వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం, రోడ్లు, త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులకు, నాయకులకు, వినతి పత్రాల ద్వారా కాలనీ సమస్యలను తెలియజేశారు. 19వ తేదీ రాత్రి కాలనీలో విద్యుత్ కాంతులు విరజిల్లాయి. సీపీఐ పోరాట ఫలితంగా తమ కాలనీకి విద్యుత్ సౌకర్యం వచ్చిందని, పలు సమస్యలు కూడా పరిష్కారం అవుతున్నాయని కాలనీవాసులు ఆంజనేయరాజును అభినందించారు. కాలనీలో విద్యుత్ కాంతులు వెలగడానికి కృషి చేసిన నాయకులకు, అధికారులకు , ఆంజనేయరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిరియాల రమేష్, షేక్ ఇస్మాయిల్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో, నరసాపురం, ప॥గో॥జిల్లా

I.P.28/2025

బిట్వీన్ :
గెద్దాడ సన్యాసిరావు ... పిటీషనర్
మరియు
1. పంది నాగవెంకటశ్రీనివాసరావు
2. పంది చిరంజీవి
3. మోటుకూరి రామతులసి
4. ఆఫీషియల్ రిసీవర్, ఏలూరు వారు
... రెస్పాండెంట్స్

పై నంబరు గల I.P.28/2025 లోని పిటీషనరు నకు 1, 2 వ రెస్పాండెంట్లు ప్రో నోటు బాకీ నిమిత్తమున్నూ మరియు 1వ రెస్పాండెంటు 3వ రెస్పాండెంటు వారికి సదరు ఆస్తిని తెలిసి ది.29-09-2025వ తేదీన అమ్మివేసినారు. కావున సదరు I.P లో చూపించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని 4వ రెస్పాండెంటు అయిన అఫీషియల్ రిసీవర్, వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్, ఏలూరు వారికి అప్పగించి, వారి ద్వారా విక్రయించి సదరు బాకీని పిటీషనరునకు ఇప్పించులాగున సదరు పిటీషనరు పై కోర్టులో ఈ I.P పిటీషన్ ను దాఖలు చేయడమైనది. కావున మీరు స్వయముగా గాని, పిటీషనరు/క్రెడిటర్ ఇన్సాల్వెన్సీ పిటీషను దాఖలు చేసినందున, యిందు విషయమై ఎవరికైన ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల ది.09-01-2026వ తేదీన ఉదయం 10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని, కోర్టులో హాజరు అయి మీ అభ్యంతరములను తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు గ్రంథము జరుగునని యావన్మందికి తెలియజేయడమైనది.

పిటీషన్ షెడ్యూలు ఆస్తి వివరము

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, ఆచంట సబ్ డి లో చేరిన వల్లూరు గ్రామ పంచాయతీ ఏరియాలోని, వల్లూరు గ్రామం తాలూకు, జి.పల్లం రి.స.నెం.292-2బి రులోని రెవిన్యూ వారి లెక్కలలో నమోదు కాబడినట్టువంటి రి.స.నెం.292-2బి1రు యం.0-53ట్లు భూమికి హద్దులు:
తూర్పు : ల్యాండ్ ఆఫ్ ఎక్సిక్యుటెంట్
దక్షిణం : నడింపల్లి పాండురంగ రాజు మరియు హరి వెంకట రావు గార్ల భూమి
పడమర : పంటకాలువ
ఉత్తరం : కట్టుంగ ఆంజనేయులు గారి భూమి
యావత్తు ఈజుమెంటు హక్కులతో సహా

సాదే అవినాష్ & పి.లక్ష్మి
జి.పి.సుదర్శన రావు
పిటీషనర్ తరపున న్యాయవాదులు,
నరసాపురం
సెల్: 9666890503, 9985649898
స్థలం : నరసాపురం
తేదీ : 20-12-2025

యథావిధిగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

- నిరసనకు సిద్ధమైన వామపక్షాలు

విశాలాంధ్ర - వేలేరుపాడు : ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని సీపీఐ మండల కార్యదర్శి బాడిశ రాము ప్రభుత్వాన్ని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కమ్యూనిస్టుల పోరాటాల ఫలితంగా ఏర్పడిన ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని హక్కుగా ఉన్న ఉపాధి పథకాన్ని సాధారణ పథకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేసే ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరైన విధానం కాదన్నారు. పని దినాలు 100 నుండి 125 రోజులకు మారుస్తున్నామని ప్రజలను మభ్యపెట్టి పథకంలో అనేక మార్పులు చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ పేద కుటుంబాల కార్డులు తొలగించి ఉపాధికి దూరం చేశారన్నారు. ఒకవైపు ఈ పథకాన్ని మరింత పటిష్టం చేసి గ్రామీణ పేదలకు 200 రోజులు పని దినాలు కల్పించడంతో పాటు 500 రూపాయల కనీస కూలీ ఇవ్వాలని వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు నిరసన వ్యక్తం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం ఉన్న వాటిని కుదించాలని ఆలోచించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం చర్యలను వ్యతిరేకిస్తూ ఈనెల 22న వామపక్షాల ఆధ్వ ర్యంలో నిరసనకు సిద్ధమైనట్లు తెలిపారు. రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు తదితరులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

సామాజిక తనిఖీపై గ్రామసభ

విశాలాంధ్ర- పాలకోడేరు : పాలకోడేరు మండలం గొరగనమూడి గ్రామపంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామరాజు అధ్యక్షతన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ ఆర్థిక సంవత్సరం పనులకు సంబంధించి సామాజిక తనిఖీపై శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శివరామరాజు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదులు అందలేదని అన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ చిట్టి జయరాజు మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 90 మందికి జాబు కార్డులు జారీ చేశామని, ప్రభుత్వ ఆదేశానుసారం సంవత్సరంలో 100 పని దినాలు ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, ఈ గ్రామంలో సుమారు 30 మంది పని దినాలను సద్వినియోగం చేసుకున్నరన్నారు. ఈ సమావేశంలో ఎస్ ఆర్ పి కె. వి. రమణ, డి ఆర్ పి కె. దుర్గ భవాని, వి ఎస్ ఏ కె. రోషిని, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి డిఎఫ్ఎస్ జిమ్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2

ప్రారంభించిన ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

విశాలాంధ్ర-చింతలపూడి: క్రీడలను ప్రోత్సహించడం వలన స్నేహ సంబంధాలు పెరుగుతాయని చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి పట్టణంలో రేచర్ల వాటర్ ట్యాంక్ వద్ద డిఎఫ్ఎస్ జిమ్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ రిబ్బన్ కట్ చేసి, టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బ్యాట్‌పట్టి కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, చింతలపూడి పట్టణ అధ్యక్షుడు తాటి అప్పారావు, మాజీ సర్పంచ్ చిట్లూరి ధర్మరాజు, కొత్తపూడి శేషగిరిరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు క్రీడాకారులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిలో ఎక్స్ రే టెక్నీషియన్ లేరు

రెగ్యులర్ టెక్నీషియన్‌ను నియమించాలని రోగుల మనవి



విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి తాలూకాలోనే పెద్దాసుపత్రి చింతలపూడి ఏరియా ఆసుపత్రి. రెండు జిల్లాల సరిహద్దు ప్రాంత రోగులు ఇక్కడికి నిత్యం వస్తూ ఉంటారు. ప్రమాదవశాత్తు ఎవరైనా కింద పడి ఆసుపత్రికి వెళ్తే చెయ్యి కి గాని,కాలికి గాని ఏమైనది తెలుసుకోవడానికి ఎక్స్ రే తీయడానికి ఆస్పత్రిలో ఎక్స్ రే టెక్నీషియన్ లేక పోవడంతో ఆసుపత్రి వైద్యులు బయట ఎక్స్ రే తీయించి పట్టుకు రమ్మంటున్నారు. రోగులు నానా ఇబ్బందులు పడి బయట ప్రైవేట్ ల్యాబ్ లకు వెళ్లి ఎక్స్ రే తీయిస్తే అలా కాదు ఇంకో ఎక్స్ రే తీయించి రండి అని వైద్యులు అంటుండటంతో మళ్ళీ ఇంకో ఎక్స్ రే కోసం వెళ్లాల్సిన పరిస్థితి .. ఆసుపత్రిలో ఎక్స్ రే టెక్నీషియన్ పోస్ట్ ఖాళీ అవ్వడంతో వేరే టెక్నీషియన్ అప్పుడప్పుడు డిప్యుటేషన్‌పై వస్తుంటారని సమాచారం. నిత్యం వందల మంది రోగులు వస్తూ ఉండే పెద్దాసుపత్రికి రెగ్యులర్ ఎక్స్ రే టెక్నీషియన్ పోస్ట్ భర్తీ చేయాలని రోగులు జిల్లా అధికారులను కోరుతున్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలి



విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రజలు స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా వుండాలని చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్ఎ ప్రసాద్ తెలిపారు. టి నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తెడ్లం విలేజ్ హెల్త్ క్లినిక్ ఏరియాలోని ప్రజలకు స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వ్యాధి లక్షణాలు, ఎలా వ్యాప్తి చెందుతుంది నివారణ చర్యలపై ప్రజలకు వివరించారు. డెంగ్యూ మలేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు తెలియజేసారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సొంగా సిద్ధయ్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఏఎన్ఎం నర్మద, ఆశా వర్కర్ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదేవరపేట హైస్కూలులో కెరియర్ గైడెన్స్

విశాలాంధ్ర-తాళ్లపూడి : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదేవరపేట హైస్కూల్‌లో కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనిలో భాగంగా పిల్లలకు నైతిక విలువలు, దేశభక్తి పరీక్షలలో ఒత్తిడి నిర్వహణ వంటి అంశాలపై మోటివేటర్ అనంతం సాయి రెండు గంటల పాటు పిల్లలకు తెలియ చేశారు. విద్యార్థులకు పరీక్షలలో ప్రథమ ద్వితీయ త ృతీయ బహుమతులను, 120 మంది విద్యార్థిని విద్యార్థులకు ఒక ఫైల్, దేశ నాయకులు పురాణ పురుషులు ఉన్న స్టిక్కర్స్ అందజేశారు. పిల్లలకు పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాళ్లపూడి మానవత అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ స్కూల్ లైబ్రరీకి కొన్ని బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులు, రీజనల్ చైర్మన్ చంద్రయ్య మాస్టారు, ఇంజరపు అబ్బులు, గద్దం సాయిబాబా, బార్నాల శంకర్, వెలుగుబంటి రఘు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తూర్పుగోదావరి జిల్లా

అధిక బరువుకు ఎనబై వేల అపరాధ రుసుము

విశాలాంధ్ర - సీతానగరం: అధిక బరువుతో పట్టుబడ్డ ఇసుక లారీలకు అపరాధ రుసుము విధించారు. శుక్రవారం మైన్స్ ట్రాన్స్ఫర్ట్ ఎస్ఐ కె.ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా బొబ్బిల్లంక గ్రామం వద్ద రఘుదేవపురం ర్యాంపు నుంచి నిబంధనలకు విరుద్ధంగా అధిక బరువుతో ఇసుక రవాణా చేస్తుండగా మూడు లారీలను పట్టుకుని సీతానగరం పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసిన సంగతి అందరికీ తెలిసిందే. నిబంధనలు పాటించని కారణంగా ఒక్కో లారీకి 80 వేల రూపాయలు రవాణా శాఖ అధికారులు అపరాధ రుసుము విధించారు. సామర్థ్యానికి మించి ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైన యర్నగూడెం యువకుడు రవితేజ

విశాలాంధ్ర-దేవరపల్లి: ఇటీవల నిర్వహించిన పోలీస్ ఉద్యోగ నియామకాల్లో దేవరపల్లి మండలంలోని యర్నగూడెం గ్రామానికి చెందిన యువకుడు బొడ్డు రవితేజ ప్రతిభచూపించి కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు తన విజయానికి అమ్మ ప్రోత్సాహమే కారణమని రవితేజ అన్నారు తండ్రి వీరవేంకటేశ్వర రావు అనారోగ్యంతో తన17వ ఏట మృతి చెందగా తల్లి బుజ్జమ్మ ఆశ కార్యకర్తగా పనిచేస్తూ చిన్నపాటి టిఫిన్ దుకాణం నడిపేదని అమ్మకు సహాయంచేస్తూ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశానని తెలిపారు. చిన్నప్పటి నుండి దేశసేవలో భాగమైన ఆర్మీ పోలీస్ వంటి రక్షణశాఖల్లో ఉద్యోగం చేయాలనే బలమైన కోరిక ఉండేదని తన కోరిక సాకారమైందని, మరింత కృషి పట్టుదలతో ఉన్నత బాధ్యతలు అందుకునేందుకు కృషి చేస్తానని రవితేజ తెలిపారు. గ్రామ సర్పంచ్ బొంతా భరత్ బాబు, సొసైటీ చైర్మన్ పెన్మెత్స సుబ్బరాజు, కారుమంచి స్వామీజీ, బొల్లిన విజయభాస్కర్, గద్దె శ్రీనివాస్, పుట్టా రామారావు, ధూళిపూడి రవీంద్ర తదితరులు రవితేజకు అభినందనలు తెలిపారు

మేరీమాత పుణ్యక్షేత్రం సిబ్బందికి క్రిస్మస్ కానుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి : దేవరపల్లి మండలంలోని గౌరీపట్నం నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రం సిబ్బందికి శనివారం సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని నిత్యావసర వస్తువులు, కిరాణా సరుకులు, దుస్తులు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్మలగిరి క్షేత్రం డైరెక్టర్ ఫాదర్ జాన్ పీటర్ మాట్లాడుతూ నిర్మలగిరి పుణ్య క్షేత్రం సిబ్బందికి ప్రతి సంవత్సరం సెమీ క్రిస్మస్ పురస్కరించుకుని దుస్తులు సరుకులు బట్టలు పంపి చేస్తున్నామని తెలిపారు ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమం చేపట్టటం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. నిర్మలగిరి పుణ్యక్షేత్రం నిత్యాన్న దానం కాంట్రాక్టర్ కళ్ళే నాగేశ్వరరావు మాట్లాడుతూ నిర్మలగిరి క్షేత్రంలోని సిబ్బందికి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. సుమారు 200 మంది సిబ్బందికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ ప్రేమ్ కుమార్, జనసేన వీర మహిళ దిరిసిన ఫాతిమారాణి, కొమ్మర అనిల్, పెరవలి నాని పాల్గొన్నారు.

వీసీపై దౌర్జన్యం హేయమైన చర్య

రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

విశాలాంధ్ర - రాజమండ్రి సిటి : వైసీపీ అధికారంలో ఉండగా, పాఠశాల విద్య దగ్గర్నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు ఏనాడూ రాజకీయాలకు అతీతంగా పనిచేయలేదని, ఎప్పుడూ విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నించామని, కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి విద్యాలయాల్లో అరాచకాలు, ఘోరాలు పెరిపోయా యని రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూనివర్శిటీ ప్రాంగణాలలో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలు కానీ. లేక రాజకీయ పార్టీకి సంబంధించిన గుర్తులుగాని రంగులు కానీ ఉపయోగించ కూడదన్న జ్ఞానం లేకుండా కేవలం ఒక ప్రచార యావతో యూనివర్శిటీలోకి అర్ధరాత్రి రెండు గంటలకు ప్రవేశించి ఓ దొంగల మాదిరిగా ఫ్లెక్సీలు కట్టుకుని వాటిమీద గ్లాస్ గుర్తులు, సైకిల్ గుర్తు, పసుపు రంగు లాంటివి కనిపించేట్టుగా పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పెడితే అది తప్పు ని, మంచి పద్ధతి కాదని వాటిని తొలగించమని చెప్పిన పాపానికి ఆఘమేఘాల మీద ఎమ్మెల్యే సతీమణి వెంకటలక్ష్మి యూనివర్శిటీకి వెళ్ళి యూనివర్శిటీ వీసీ మీద దాడి చేయడానికి వెళ్ళడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. కూటమి పాలన వచ్చి రెండేళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకూ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చెయ్యలేదని విమర్శించారు.

గోపాలపురం నియోజకవర్గంలో వైసీపీకి భారీషాక్

50 మంది రాజీనామా

విశాలాంధ్ర-గోపాలపురం : వైసీపీలో అంతర్గత కలహాల వల్ల విసుగు చెంది 50 మంది నాయకులు, కార్యకర్తలు పార్టీ సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేశారు. శనివారం గోపాలపురంలోని వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వింత అమర ప్రసాద్ ఇంటిదగ్గర ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా

అమర ప్రసాద్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాలిన వెంకటేశ్వరమ్మ, శాప్ మాజీ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు వారా సంగీత సంయుక్తంగా మాట్లాడుతూ నాయకులలో ఉన్న లోపాల దృష్ట్యా వ్యక్తిగత కారణాల వల్ల వైసీపీ సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అమర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్నేళ్లగా కాంగ్రెస్ పార్టీలో వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అనంతరం జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించామన్నారు. కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల వైసీపీకి రాజీనామా చేసినట్లు వారు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో రాష్ట్ర మాజీ శాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి ,వైస్ ఎంపీపీ బాలిన వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు వారా సంగీత, గ్రామ కమిటీ అధ్యక్షులు వింత అమర ప్రసాద్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ ముద్దన మురళి, సుమారు 50 మంది నాయకులు ఉన్నారు.త్వరలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లో చేరనున్నట్లు సమాచారం.

రేపు సీపీఐ ఆందోళనలు జయప్రదం చేయండి

సీపీఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టడాన్ని నిరసిస్తూ ఈనెల 22న రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో తలపెట్టిన ఆందోళనలు జయప్రదం చేయాలని సీపీఐ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక కూరగాయల సెక్షన్ శాఖ సమావేశం కూరగాయల మార్కెట్ ఆవరణలోని కూరగాయల సెక్షన్ అధ్యక్షులు, శాఖా కార్యదర్శి వర్రి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రేఖా భాస్కరరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం పార్లమెంట్ లో బిల్లు చేసిందన్నారు. కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని చట్టంలో మార్పు చేసిందని,

గతం లో 90 శాతం కేంద్రం భరించేదని ఇప్పుడు రాష్ట్రాలు 40 శాతం భరించకపోతే పథకం నిర్వీర్యం అవుతుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 22 తేదీన ఎంఆర్ఓ కార్యాలయాల వద్ద చేయతలపెట్టిన ధర్నా విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 26 వ తేదీకి సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకొని 101 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శతవార్షికోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో వార్డులు అన్ని శాఖలు సీపీఐ తోరణాలతో అలంకరించి అరుణ పతాకాలను ఆవిష్కరించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక,కార్పోరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఉద్యమించాలని, పార్టీ చరిత్రను ప్రజలలోకి తీసుకెళ్లాలని, అందుకోసం ఈ నెల 20 నుండి 26 వరకు సభలు, సమావేశాలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. జనవరి 18న 5 లక్షల మందితో పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులతో ఖమ్మంలో జరిగే శతవార్షిక బహిరంగ సభ ను విజయవంతం చెయ్యాలని జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు,జిల్లా సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు కోరారు.

ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వి. కొండలరావు,జట్ల సంఘం కార్యదర్శి సప్పు రమణ, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు నల్లా రామారావు, ఎస్.అప్పలరాజు, ఎన్. కన్నారావు, కె. దేముళ్ళు, కె. మంగపతి, ఆర్. నాగభూషణం, ఎస్. జగదీష్, ఎస్. కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

వినూత్న పద్ధతులతో పంచాయతీ ఆదాయం పెంపు

విశాలాంధ్ర - సీతానగరం: వినూత్న పద్ధతులతో పంచాయతీ ఆదాయం పెంచుకోవడం ఎలా అని దానిపై సచివాలయం గ్రామ స్థాయి అధికారులకు ఎంపిడిఓ ఎం.భారతి ఆధ్వర్యంలో శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇప్పటికే శిక్షణ

పొందిన పంచాయతీ కార్యదర్శి రజాక్ శిక్షణ అందించారు. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీలలో స్వయం ప్రాతిపదికన ఆదాయ వనరులను ఎలా పెంచుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ పంచాయతీలో ఆదాయం పెంపునకు నూతన పద్ధతులను అనుసరించాలని అన్నారు. వీటిలో ప్రధానంగా ఇంటి, నీటి పన్నులను వంద శాతం కట్టించుకోవాలని సూచించారు. ఖాళీగా ఉన్న పంచాయతీ స్థలాల్లో ఫల వృక్షాలను పెంచి వాటి ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని అన్నారు. ముఖ్యంగా చెత్త సంపద కేంద్రాల ద్వారా సంపద సృష్టి పై దృష్టి సారించి ఆదాయం పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల అధికారి డిప్యూటీ ఎంపీడీవో వెంకట రెడ్డి, ఏ ఓ సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వి ఆర్ ఓలు పాల్గొన్నారు.

కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా సీఎం సహాయనిధి

విశాలాంధ్ర - రాజానగరం : అనారోగ్యాల బారిన పడే పేదల కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా ప్రభుత్వం ఆదుకు నేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి దోహదపడుతుందని

తూర్పు గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. వివిధ కారణాల కారణంగా అనారోగ్యం బారిన పడి ఖరీదైన వైద్య చికిత్సలు పొందిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు శనివారం పంపిణీ చేశారు.దీనిలో భాగంగా మండలంలోని దివాన్ చెరువు, పాలచర్ల, పుణ్యక్షేత్రం, నామవరం, సంపతనగరం, కొండగుంటూరు, మల్లంపూడి, నందరాడ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ:4,89,587కు సంబంధించిన చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గంగిశెట్టి చంటిబాబు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, మాజీ ఎంపీపీ బచ్చు ప్రసాద్,ఏఎంసి డైరెక్టర్ పెమ్మనబోయిన వెంకటేష్,నాయకులు చిట్టిప్రోళ్ళ పద్దరాజు, మద్దిరెడ్డి చిన్న వెంకటేశ్వరరావు, డాక్టర్ అత్రు రాజేష్, సోడసాని త్రిమూర్తులు, పెనుగొండ చిన్ని, తోరాటి శ్రీను,తెల్ల మేకల వీరబాబు, అంగర శ్రీను, చిటికెన కిరణ్ సాయి గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్టిఎస్ అబ్బురపరిచిన సంగీత విభావరి

- ఉర్రూతలూగిన విద్యార్థులు

విశాలాంధ్ర - రాజానగరం : నూరుశాతం ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న ఐఎస్టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన సంగీత విభావరి శ్రోతలను అబ్బురపరి చింది. మండలంలోని తూర్పు గానుగూడెం గ్రామంలోని ఐఎస్టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రఖ్యాత గాయకులు కార్తీక్ ప్రత్యక్ష ప్రచారంలో భాగంగా, ఎం3 ఎంటర్టైన్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక సంగీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రసిద్ధ గాయనిలు శ్రీమహతి, శ్వేత సోమసుందరన్ హాజరై తమ గాన మాధుర్యంతో శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు.దీంతో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులకు ఈ కార్యక్రమం ఒక వీనుల విందుగా మారి, మొత్తం ప్రాంగణాన్ని ఉత్సాహం, సంగీతంతో నింపింది. కార్యక్రమాన్ని మరింత విశేషంగా మార్చుతూ, గాయనిలు విద్యార్థులతో మమేకమై, వారిని ప్రోత్సహించారు. కొంతమంది విద్యార్థులను వేదికపైకి ఆహ్వానించి, వారిచేత పాటలు పాడించి వారి ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చారు.ఈ సంగీత సాయంత్రం వినోదంతో పాటు విద్యార్థుల్లో కళాప్రతిభను పెంపొందించేలా స్ఫూర్తినిచ్చింది. కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసి, ఐఎస్టిఎస్ ప్రాంగణం సంగీతంతో మార్మోగింది. దీంతో విద్యార్థులు కేరింతలు, కరతాళ ధ్వనులతో వర్సిటీ ప్రాంగణం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో కళాశాలలో ఎంబిఏ ఫాకల్టీ రమేష్ బాబు వేదిక పైన డ్రమ్స్‌ను వాయించి అందరిని మైమరిపించారు ప్రిన్సిపాల్ రాజాశ్రీ, ఏవో,విభాగాధిపతులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలల్లో "ముస్తాబు" కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయం, విజయవాడ నుంచి వచ్చిన ఎం. కమల, డీడీ ఎడ్యుకేషన్ (అడాప్షన్ ఆఫీసర్), తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం శనివారం పీఎంఎస్ గర్ల్స్ హాస్టల్ 1, రాజమహేంద్రవరం, పీఎంఎస్ గర్ల్స్ హాస్టల్ - 2, రాజమహేంద్రవరం మరియు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, బొమ్మూరు నందు "ముస్తాబు" కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పీఎంఎస్ గర్ల్స్ హాస్టల్ 2, రాజమహేంద్రవరం , ఆశ్రమ పాఠశాల, బొమ్మూరు లను తనిఖీ నిర్వహించి, పీఎంఎస్ గర్ల్స్ హాస్టల్ 2లో నిర్వహణపై సంత ృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినుల కోసం అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళిక అమలును పరిశీలించి, ఉత్తమ విద్యా ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని ఆదేశించారు. విద్యార్థినులు చక్కని ప్రణాళికతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాల టాయిలెట్లలో పరిశుభ్రత మరింత మెరుగుపరచాలని ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. ఇందిరా ప్రియదర్శిని కి సూచించారు.మూడు హాస్టళ్లలో విద్యార్థినులతో సమావేశమై "ముస్తాబు" కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంను వివరించి, పరిశుభ్రతను పాటించాలని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, క్రాంతి, త్రివేణి, లక్ష్మణ్, శ్రీనివాస్, సూర్యం, ఆశ్రమ పాఠశాల బొమ్మూరు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం. ఇందిరా ప్రియదర్శిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

21న సంఘమిత్ర కనకం అప్పలస్వామి శతజయంతి వేడుక

విశాలాంధ్ర - రాజమండ్రి సిటి : అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రియ శిష్యుడు, సంఘమిత్ర కనకం అప్పలస్వామి శతజయంతి వేడుక ఈనెల 21 న ఆనం రోటరీ హాలులో నిర్వహిస్తున్నట్లు సమతా సేవా సమితి వ్యవస్థాపకులు రిటైర్డ్ వాణిజ్యపన్నుల శాఖ ముఖ్య కమిషనర్ మేడిశెట్టి తిరుమల కుమార్ చెప్పారు.అలాగే సమతా సేవా సమితి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతాయని ఆయన తెలిపారు.ఆదివారం ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరవుతారని తెలిపారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేడిశెట్టి తిరుమల కుమార్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రముఖ సాహితీ వేత్త ఎస్.ఆర్.పృథ్వీ రచించిన సంఘమిత్ర కనకం అప్పలస్వామి పుస్తకావిష్కరణ జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,మాజీ ఎంపీ ఉండపల్లి అరుణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు,శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కనకం అప్పలస్వామి రాజమండ్రిలో ఎంతోమందికి తనవంతు సహాయం చేశారని,శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘానికి ఎనలేని సేవలు అందించారని ఆయనవివరించారు.అమరజీవి పొట్టి శ్రీరాములకు కనకం అప్పలస్వామి అంటే ఎంతో ఇష్టమని మేడిశెట్టి తిరుమల కుమార్ చెప్పారు. విలేకరుల సమావేశంలో సమతా సేవా సమితి వ్యవస్థాపక కార్యదర్శి సానబోయినరామారావు,కనకం అప్పలస్వామి కుమారుడు రిటైర్డ్ తహసీల్దార్,సమతా సేవా సమితి అధ్యక్షుడు కనకం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పాలమూరి రామ్ కుమార్, కనకం ఓం ప్రకాష్, కనకం కరుణ కుమార్ గాంధి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



నేడు పల్స్ పోలియో కార్యక్రమం

విశాలాంధ్ర - గోకవరం : ఈనెల 22న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని గోకవరం మండలం జి. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరన్ మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులను స్వచ్ఛంద సంస్థలను కోరారు. పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం మండలంలో 40బూత్ లు,3ట్రాన్సిట్ పాయింట్స్ రెండు మొబైల్ వాహనాలు మొత్తం 6,392 మందిని ఏర్పాటు చేశామన్నారు. 0నుండి 5సంవత్సరాల వయసుగల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని హై రిస్క్ ఏరియాలైన ఇటుకబట్టీలు, కోళ్ల ఫారాలు, సంచారజాతులవారికి వేస్తారని తెలిపారు.

సీనియర్ పాత్రికేయుడు గోపాలకృష్ణ మృతి

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు నందూరి గోపాల కృష్ణ (70)శనివారం హఠాన్మరణం చెందారు. ఆంధ్రభూమి, విశాలాంధ్ర, విజన్ పత్రికల్లో ఈయన పని చేశారు. షార్ట్‌హ్యాండ్ నేర్చుకున్నారన టానికి గుర్తుగా ఎప్పుడూ ఆయన జేబులో పెన్సిల్ దర్శనమిస్తుంది. అందరికి తలలో నాలుకలా సహాయం చేయటానికి ముందుంటారు. రెండు రోజులుగా జ్వరం తో బాధ పడుతూ శనివారం ఉదయం నేలపై పడిపోయారు. అనంతరం ఆస్పత్రికి వెళ్లేందుకు ఓ వ్యక్తిని సాయం కోరారు. కాసేపట్లోనే కన్ను మూశారు. ఇతని మేనల్లుళ్లు రాజ మహేంద్రవరం లో పత్రికా రంగం లోనే వున్నారు. ఈయన మృతి వార్త విని తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు పాత్రికేయులు ఆయన మృతదేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు నివాళులు అర్పించారు. జె.ఏ.సి నాయకులు నాయకులు జోడాల వెంకట్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. తాళ్లపూడి తహశీల్దారు లక్ష్మీ లావణ్య తన సంతాపాన్ని తెలిపారు. వివిధ శాఖల ఉద్యోగులు కూడా సంతాపం తెలిపారు.

గోదావరి నడిబొడ్డున జగన్ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటి : ఈ నెల 21వ తేదీన మాజీ ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజును పురస్కరించుకుని స్థానిక గోదావరి నడి బొడ్డున ఇసుక తిన్నెల పై వైవిధ్యంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ జక్కంపూడి రాజా కేకు కట్ చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో జగన్ అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజల గుండెల్లో నిలిచి పోయారన్నారు. జగన్ పుట్టిన రోజును ఇలా ఒక రోజు ముందుగా గోదావరి నడిబొడ్డున జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కానీ , ప్రజలకు మేలు చేయడంలో కానీ జగన్‌ది అందెవేసిన చేయి అన్నారు. జగన్ వీరాభిమాని వినయ్ మాట్లాడుతూ ఒకప్పుడు తమ కుటుంబ సభ్యులు ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి వ్యవసాయం చేసి కష్టాలు పడేదని,కానీ వైఎస్ రాజ శేఖర్ రెడ్డి జల యజ్ఞం పుణ్యమా అని ఈ రోజు సుఖంగా ఆనందంగా ఉంటున్నామన్నారు. తాను జగన్ , జక్కంపూడి రాజా వీరాభిమాని నని చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

నేడు రాజమండ్రిలో వాజ్ పేయి విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటి : వాజ్ పాయి ఒక నిశ్శబ్ద విప్లవమని, ఆయన ఆలోచనలు ప్రజలకు తెలపాలన్నదే తన సంకల్పమని, ఆ కారణంగానే వాజ్ పేయి విగ్రహాలు ఆవిష్కరిస్తున్నా మని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. శనివారం స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీని తీర్చిదిద్దిన ఘనత వాజ్ పేయిదని, ప్రధానిగా వాజ్‌పాయ్ దేశంలో మౌలికమైన మార్పులు చేశారని, ప్రధానంగా పోక్రాన్ అణు పరీక్ష, ప్రపంచ దేశాల సరసన భారత దేశాన్ని వాజ్‌పేయి నిలబెట్టారన్నారు. మధ్యాహ్న భోజనం పథకం, పిల్లలకు యూనిఫాం, ఎంబీబీఎస్ కళాశాలలు, రూరల్ మరియు అర్బన్ హెల్త్ సెంటర్లు వాజ్ పాయ్ ఏర్పాటు చేయించారన్నారు. ఈ 21న రాజమండ్రిలో జాగృతి బ్లడ్ బ్యాంక్ సెంటర్ సమీపంలో వాజ్ పేయి విగ్రహం ఆవివిష్కరించనున్నట్లు చెప్పారు. 22 వ తేదీన ఏలూరులో విగ్రహావిష్కరణ చేస్తుండగా, 25 న అమరావతిలో 2 ఎకరాల భూమిలో వాజపేయి స్మృతివనం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర , ఇతర బిజెపి నేతలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం కృష్ణపాలెం గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, వృద్ధుల ఆశ్రమానికి గదుల సీలింగ్ నిమిత్తం వైజాగ్ వాస్తవ్యులు శనివారం గుడిమెట్ల నాగచంద్రారెడ్డి, సత్యవేణి దంపతులు 40 వేల రూపాయల విరాళాన్ని ఆశ్రమ వ్యవస్థాపకులు గుదే శ్యామలాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పాలెం గ్రామ పెద్దలు సత్తి, సాయి ఈశ్వర్ రెడ్డి , గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి సొసైటీ వద్ద శనివారం స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్‌పర్సన్ ఉప్పులూరి సోమేంద్రరామారావు ఆధ్వర్యంలో దేవరపల్లి సొసైటీ వద్ద సంఘ పరిధిలో గ్రామాలైన రామన్న పాలెం, ధూమంతునిగూడెం, కొత్తగూడెం, అచ్చయ్య పాలెం, బుచ్చయ్య పాలెం, సుబ్బరాయ పురం గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దేవరపల్లి సొసైటీ వద్ద సంఘం సీఈవో ఎంకె శ్రీనివాస్ సభ్యుల చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం పర్సన్ కవల సీతారత్న సూర్యకుమారి, దేవరపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిగం శ్రీధర్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ముగిసిన వర్క్‌షాప్

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఫోరెన్సిక్ విభాగంలో నిర్వహించిన ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతంగా ముగిసింది. ఆదిత్య విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ పి రవి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నిరంతర ఫ్యాకల్టీ అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను గురించి వివరంగా తెలియజేసారు. 'థర్డ్ ఐ టెక్నో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్' డిజిటల్ ఫోరెన్సిక్ విశ్లేషకుడు నవీన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేట్ డీన్స్ లాస్ అనిల్ చవాన్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ పివి నాగేశ్వరరావు హాజరై కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి దోహదపడ్డారు. విలాస్ అనిల్ చవాన్ మాట్లాడుతు, ఫ్యాకల్టీ సభ్యులు చురుకుగా పాల్గొని, వర్క్‌షాప్‌ను అర్థవం తమైన, విజయవంతమైన విద్యా కార్యక్రమంగా మార్చారని అన్నారు.

విశాలాంధ్ర గోదావరి కాకినాడ జిల్లా

జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ గురజనాపల్లికి ప్రథమస్థానం

విశాలాంధ్ర - కరప : కరప మండలం గురజనాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు వివి రమణమూర్తి తయారు చేసిన తరువాత తరం స్మార్ట్ స్కూల్ ఎకో సిస్టం ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిందని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివి రమణ మూర్తిని ఉపాధ్యాయులందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐవి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకత, సేవా దృక్పథంతో పని చేయాలి

జగ్గంపేట స్టేషన్ తనిఖీలో డీఎస్పీ హరిహర రాజు

విశాలాంధ్ర - జగ్గంపేట : పెద్దాపురం డిఎస్పి హరిరాజు జగ్గంపేట పోలీస్ స్టేషన్ను వార్షిక భాగంగా శనివారం ఉదయం తనిఖీ చేశారు. పోలీసుస్టేషన్ ప్రాంగణం, లాక్అప్స్, రికార్డులు, ప్రాపర్టీ స్టోరేజ్ రూమ్, కేస్ డైరీ (జఐ) ఫైళ్లను సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణలో మరింత క్రమశిక్షణ, పారదర్శకత, ప్రజా సేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, సాంకేతిక వనరుల వినియోగం, ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని , గ్రామాలను సందర్శిస్తూ శాంతి భద్రతలపై, సైబర్ క్రైమ్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేసుల పెండెన్సీ తగ్గించాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలి. ప్రాపర్టీ కేసుల్లో రికవరీ సాధించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేయాలని సుచించారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ ఐపీఎస్ వారి ఉత్తర్వులు పాటించి, జగ్గంపేట పిఎస్ పరిధిని, నేర రహిత ప్రాంతంగా చేయాలని డిఎస్పి కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ˉ=ఖ శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధితులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి స్థానిక ఎన్నికలకు వెళ్లండి

సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ

విశాలాంధ్ర - పిఠాపురం : కాకినాడ జిల్లా పిఠాపురం వచ్చే స్థానిక పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలుకు వెళ్ళేముందు పేదల ఇండ్లస్థలాలు ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలకు వెళ్ళాలని డిమాండు చేస్తూ, గత ప్రభుత్వంలో స్థానిక ఏడుకాలవలులో సేకరించిన స్థలాలు బాధితులకు చూపించే కార్యక్రమం సీపీఐ నాయకులు సాకా రామకృష్ణ చేపట్టారు. ఈసందర్భంగా రామకృష్ణ పాత్రికేయులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో సేకరించిన భూమిని పరిశీలన చేసి మట్టితో లేఔట్ రోడ్లు వసతులు కల్పించాలని ఆయన కోరారు. బాదితులు సార్వత్రిక ఎన్నికలు జరిగాక ఇళ్ల స్థలాల కోసం బాధితుల ఆవేదన పవన్ కళ్యాణ్ పట్టించుకోలేదని, మళ్ళీ స్థానిక ఎన్నికలకు సిద్ధం అవుతున్నారని స్థలాలు ఇచ్చేవరకు ఎన్నికలు జరగకుండా బోయ్ కట్ట చేస్తామని బాదితులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత బహు జన పార్టీ జిల్లా నాయకులు రాజాలు నాగేశ్వరరావు, పిల్లి సుభాషిణి, వి గౌరి, పిల్లి శాంతి, పి సుజాత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నేరాలపై స్పెషల్ ఆపరేషన్

- నలుగురు నిందితుల అరెస్ట్ - 58 లక్షల సొత్తు స్వాధీనం

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నియంత్రణ చర్యలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఎస్పీ జి బిందు మాధవ్ పర్యవేక్షణలో డీఎస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక బృందాలతో తనిఖీలు చేపట్టారు. ఎ1 : తాళ్ళరేవు మండలం పరదేశమ్మ పేటకు చెందిన మల్లాడి విజయకుమార్, ఎ2 : తాళ్లరేవు మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ప్రసింగి రాధాకృష్ణ, ఎ3 : కాకినాడ జగన్నాథపురం చెందిన మల్లాడి సతీష్, ఎ4 : తాళ్ళరేవు సీతారాంపురం చెందిన పరంశెట్టి బుజ్జి వెంకట దుర్గారావులు కాజులూరు మండలం కోలంక శివారు గొప్పిరేవు వంతెన వద్ద ఉన్నారని తెలియడంతో వారిని అరెస్టు చేసినట్లు ఎస్పి బిందు మాధవ్ తెలిపారు. ఈ కేసులో నిందితులను కోర్టులో హాజరు పరచగా 6 రోజుల రిమాండ్ విధించినట్టు తెలిపారు.

ముద్దాయిలు పాల్పడిన నేరాల వివరాలు : ముద్దాయిలు 24 చైన్ స్నాచింగ్ నేరాలు, 5 మోటార్ సైకిళ్ళ నేరాలు చేసినట్లు గుర్తించారు. ఈ రెండు నుండి చైన్ స్నాచింగ్ నేరాలలో బంగారం, 5 మోటార్ సైకిళ్ళ నేరాలలో మోటార్ సైకిళ్ళు మొత్తంగా 29 నేరాలలో రికవరీ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న 452 గ్రాములు బంగారంతో పాటు సుమారు 58 లక్షల రూపాయల విలువ ఉంటుందన్నారు. ఈ ముద్దాయిలను చోరీ చోత్తు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన గొల్లపాలెం ఎస్సై ఎం మోహన్ కుమార్, హెడ్ కానిస్టేబుల్స్ జి నర్సింగరావు, వివి నారాయణరెడ్డి, పివి రమణ, పీసీలు ఏ చంద్రశేఖర్, ఎం శివప్రసాద్, బి శ్రీనివాసరావు, జీవి రమణ, ఎన్ శ్రీనివాసరావు, వైజిఎస్ఎన్ మూర్తి, పి గోవిందరాజులు, హెూంగార్డు వి శివ, ఐటీ కోర్స్ సిఐ డి దుర్గా శేఖర్ రెడ్డి, పిసి పి నూకరాజు, పిఎస్ఎంఎ స్వామి, ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ అభినందించారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పాటిల్, రూరల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్య కృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాలను సరైన అవగాహనతో ప్రజలకు చేరవేయాలి

మంత్రి వాసంశెట్టి సుభాష్

విశాలాంధ్ర - కాకినాడ, రామచంద్రపురం : ప్రభుత్వం తీసుకునే విధానపర నిర్ణయాలను మీడియా సరైన అవగాహనతో ప్రజలకు చేరవేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం విఎస్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఆడిటోరియం సిఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన జిల్లా గ్రామీణ విలేఖరుల పునశ్చరణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్మికుల పని వేళలపై తీసుకున్న నిర్ణయాలు వారి సంక్షేమానికి దోహదపడతాయని మంత్రి వ్యాఖ్యానించారు. కార్మికుల పని వేళలు వారికి కుటుంబంతో గడిపే సమయాన్ని అధిక వేతనాన్ని అందుబాటులోకి తెస్తాయన్నారు. జర్నలిస్టులు కూడా కార్మికులే అని మంత్రి పేర్కొన్నారు. అయితే, వీరు అన్ని పరిస్థితుల్లోనూ పనిచేయడానికి సిద్ధపడే ప్రత్యేక కార్మికులని మంత్రి అన్నారు. అవినీతిని వెలుగులోకి తెచ్చే క్రమంలో పాత్రికేయులు పలు రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారని మంత్రి అభిప్రాయపడ్డారు. వ్యక్తిగతంతా తనపై వచ్చే వార్తలు తమ పరిస్థితులు, అభిప్రాయాలు చక్కదిద్దుకునేందుకు ఒక మార్గంగా భావిస్తామని ఆయన చెప్పారు. ఆర్‌డిఓ డి అఖిల మాట్లాడుతూ వివిధ అంశాలపై పత్రికా కథనాలు ద్వారా తాము పరిజ్ఞానాన్ని పెంచుకోగలిగామని అన్నారు. విలేఖరులకు పునశ్చరణ తరగతులు నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ సాధారణ పౌరులకు సమానంగానే పాత్రికేయులకు "స్వేచ్ఛ" వుంటుందని గమనించాలని సూచించారు. ప్రజలు హక్కులను కాపాడే రీతిలో పాత్రికేయులు తమ భావ ప్రకటనను, స్వేచ్ఛను వినియోగించాలని, జర్నలిస్టులు తమ జీవితాంతం కొత్త విషయాలను నేర్చుకుంటూనే ఉండాలని సూచించారు. రాసే అంశంపై అవగాహనతోపాటు క్లుప్తంగా రాయడం అలవర్చుకోవాలని అన్నారు. "చందమామ" మాస పత్రికలో కథలను క్లుప్తీకరణకు మంచి ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. "సత్యం ఫౌండేషన్" అధ్యక్షులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిరంతర విద్యార్థిగా అధ్యయనం చేస్తుండాలన్నారు. విలేఖరులు చేసే విమర్శలను ప్రతి ఒక్కరూ పాజిటివ్‌గా తీసుకోవాలని ఆయన సూచించారు. జర్నలిస్టుల యూనియన్ నాయకులు స్వాతి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టులకు పునశ్చరణ తరగుతులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్‌ను అభినందించారు.

సొంత ఆదాయ వనరులపై ఒక్కరోజు శిక్షణ

విశాలాంధ్ర - కరప : స్థానిక చంద్రన్న సమావేశ మందిరంలో సొంత ఆదాయ వనరులపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించుట జరిగిందని, డిప్యూటీ ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అధ్యక్షత వహించారు. ఎంపీడీవో జె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీఎస్‌డబ్ల్యుఎస్ అధికారి కర్రీ శ్రీనివాసరావు పాల్గొని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విలేజ్ సర్వేయర్లు, వీఆర్వోలతో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు తమ సొంత ఆదాయం వనరులను సృష్టించుకోవాలని గ్రామంలో ఉన్న ఆదాయ వనరులపై దృష్టి పెట్టి రెవెన్యూ వచ్చేలా చూసుకోవాలన్నారు. మార్కెట్లు, చెరువులు, కాళీ సైట్లు, ఇంటి పన్నులు, ఫలసాయ నందించే కొబ్బరి చెట్లు, షాపింగ్ కాంప్లెక్స్, రియల్ ఎస్టేట్, సీనరేజ్, కళ్యాణ మండపాలు, భవనాలు మొదలగువాటి పైన ఆదాయ మార్గాలను అన్వేషించాలన్నారు.

ప్రణాళిక ప్రకారం ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లాలోని నీటి వనరులకు సంబంధించి పంచాయతీ, రెవిన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పబ్లిక్ హెల్త్ పరిధిలోని కాలువలు, చెరు వులు, డ్రైన్‌లపై ఉన్న ఆక్రమణలను గుర్తించి ప్రణాళిక ప్రకారం తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వభరత్ అధికా రులను ఆదేశించారు. శని వారం కాకినాడ కలెక్టరేట్‌లో జేసీ అపూర్వ భరత్, ట్రైనీ కలెక్టర్ మానీ షాతో కలిసి వాచ్ డాగ్ కమిటీ సమా వేశాన్ని నిర్వహించారు. జిల్లా లోని వాటర్ బాడిలకు సంబంధించిన ఆక్రమణల వివరాలు రెవెన్యూ, పంచా యతీ, మున్సిపల్ కార్పొరేషన్, ఇరిగేషన్, డ్రైన్స్ శాఖల అధికారులతో జేసీ చర్చిం చారు. ఈ సంద ర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ జిల్లాలోని నీటి వనరులను బలోపేతం చేసే చర్యల్లో భాగంగా కాలు వలు, చెరువులు, డ్రైన్స్‌లపై ఉన్న ఆక్రమ ణలను తొలగించాలన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ, ఇరిగేషన్ అధికారులు జిల్లాలోని వాటర్ బాడీస్ పైన ఉన్న ఆక్రమణ లను గుర్తించాలన్నారు. గుర్తించిన ఆక్రమ ణలను ప్రణాళిక ప్రకారం తొలగించేందుకు ప్రతినెల లక్ష్యం నిర్దేశించుకుని పని చేయాలన్నారు. కాలువలు చెరు వులు డ్రైనేజీలలో నీటి ప్రవాహానికి అడ్డు తగిలే తూటు, గుర్రపు డెక్కను ఇతర చెత్త తొలిగింపునకు పరిష్కార మార్గాలపై అధికారులు దృష్టి పెట్టాలని జేసీ అధికా రులకు సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, జిల్లా పంచాయతీ అధికారి వి రవికుమార్, ఇరిగేషన్ ఎస్ఈ కె గోపినాథ్, పీసీబీ ఈఈ ఎం శంకరరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డ్రైన్స్ ఈఈ కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు ఆలోచనతో "ముస్తాబు"

విశాలాంధ్ర - పిఠాపురం : సీఎం చంద్రబాబు ఆలోచనలతో ముస్తాబు కార్యక్రమం స్థానిక ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ కేశవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధానంగా విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత శుభ్రత, శుద్ధమైన తాగునీటి వినియోగం, పరిసరాల శుభ్రత, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు, చర్మ సంబంధిత అంటువ్యాధుల వ్యాప్తి నివారణ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ప్రతిరోజూ పాటించాల్సిన పరిశుభ్రత అలవాట్లు విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులకు తెలిపారు.

పంచాయతీకి నిధులు సమకూర్చేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర - గండేపల్లి : పంచాయతీ నిధులను మరింత మెరుగుపరిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితర ఉద్యోగులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంచాయతీ కార్యదర్శిలు పోతుల శిరీష తరంగిణి అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా పంచాయతీ నిధులు సమకూర్చేందుకు ప్రతి గ్రామ పంచాయతీ సచివాలయాల ద్వారా గ్రామ అభివృద్ధి చేయంగా పనిచేస్తూ నిధులు ఏ విధంగా సమకూర్చుకోవాలో ప్రణాళిక ద్వారా ముందుకు వెళ్లాలని దానిపై వీడియో కాన్ఫరెన్స్‌లో పలు అంశాలను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కర్రీ హరికృష్ణ సత్యారెడ్డి, ఏవో చంద్రరావు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ మండల సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మరింత మెరుగ్గా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - రావులపాలెం : గ్రామంలోని ప్రతి వార్డులో చెత్తా చెదారంతో పాటు మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి ఎల్ దుర్గాప్రసాద్ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. శనివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గ్రామంలోని జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించారు. రహదారులను డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ వేయాలన్నారు. అలాగే రింగురోడ్డు, చేపల మార్కెట్ ప్రాంతాల్లో పర్యటించారు. డ్రైనేజీ కాలువల్లో పూడికలను ఎప్పటికప్పుడు తొలగించాలని, పారిశుధ్య పనులు మరింత మెరుగుపడాలని పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా తడి-పొడి చెత్త పారిశుద్ధ్య కార్మికులకు వేర్వేరుగా అందించాలని దీనికి గ్రామ ప్రజలంతా సహకరించాలన్నారు.

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD

కాకినాడ శాఖ

37-1-7/2, గోల్డ్ మార్కెట్ సెంటర్, మెయిన్ రోడ్, కాకినాడ-533001
ఫోన్: 97050 21291, ఇమెయిల్ : kakinada@indianbank.co.in

స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన
"APPENDIX - IV-A" (రూలు 8 (6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) నిబంధనతో చదవబడిన ఆర్థిక ఆస్తుల భద్రత మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ అమలు చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కోసం ఇ-వేలం విక్రయ నోటీసు.

దిగువ వివరించిన స్థిరాస్తి తనఖాగా/ఛార్జ్ చేయబడిన సురక్షిత రుణదాత, భౌతిక/నిర్మాణాత్మక (సింబాలిక్) (ఏది వర్తిస్తుందో అది) స్వాధీనం అని సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి నోటీసు ఇవ్వబడింది. **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి, సెక్యూర్డ్ క్రెడిటర్ ద్వారా తీసుకోబడిన వాటిలో రికవరి కోసం **21.01.2026** న **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై విక్రయించబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, కాకినాడ బ్రాంచ్** సెక్యూర్డ్ క్రెడిటర్ ఇ-వేలం మోడ్ ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి. రూ. **2,75,86,992/-** (అక్షరాల రెండు కోట్ల డెబ్బై ఐదు లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) **15.12.2025** నాటికి. 1) శ్రీ పప్పుల గవర్రాజు, తండ్రి: పప్పుల సత్యనారాయణ (రుణగ్రహీత), డి.నెం.1-1-34ఎ, స్టీమర్ రోడ్, మాదవాయిపాలెం, నరసాపురం, పశ్చిమగోదావరి జిల్లా, ఎపి-534275, 2) శ్రీ పప్పుల సాయిబాబు (హామీదారు), తండ్రి: పప్పుల సత్యనారాయణ, 3) శ్రీ యర్రంశెట్టి వీరభద్రరావు, తండ్రి: వీర వెంకట సత్యనారాయణ స్వామి (హామీదారు), 4) శ్రీ పప్పుల మహేసు వెంకన్న, తండ్రి: పప్పుల సత్యనారాయణ (హామీదారు) ఇ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

ఆస్తియొక్క వివరణాత్మక వివరణ

ఆస్తి 1: ఆ మొత్తం భాగం 229 చ.గ. లేదా 191.46 చ.మీ. విస్తీర్ణంలో ఉంది దానితో పాటు ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ బేరింగ్ డోర్ నెంబరు 10-1-2 (పాత డోర్ నెం. 10-1-12), స్టీమర్ రోడ్, వన్నువులమ్మ గుడి దగ్గర, 16వ వార్డు నరసాపురం పట్టణం, నరసాపురం మునిసిపల్ ఏరియా, నరసాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, నరసాపురం సబ్ రిజిస్ట్రీ సరిహద్దులు మరియు కొలతలు: **తూర్పు:** మెయిన్ రోడ్డు, **పడమర:** గవర్నమెంట్ స్థలము (ప్రస్తుతం ఆర్‌టీసీ), **ఉత్తరం:** శ్రీ అసపు మరియు ఇతరుల స్థలము, **దక్షిణం:** కూర్మకోటి సత్య శివప్రసాద్‌కు చెందిన స్థలము. పైన పేర్కొన భూమి సరిహద్దులలో 229 చ.గ.లు ఆర్‌సిసి భవనము సాధారణ మార్గాలతో అన్ని సౌలభ్య హక్కులు మొదలైనవి.

రిజర్వు ధర : Rs. 74,50,000/-, EMD: Rs. 7,45,000/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599J, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 2: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 85 వద్ద 267 చ॥గ॥ లేదా 224.28 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33.06 అడుగులు, ఇతరుల ఇల్లు, **పడమర:** 33 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 75.03 అడుగులు: ప్లాట్ నెం. 83,84 స్థలము, **దక్షిణం:** 75.03 అడుగులు: ప్లాట్ నెం. 86 స్థలము.

రిజర్వు ధర : Rs. 17,75,000/-, EMD: Rs. 1,77,500/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB006707367599, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 3: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 86 వద్ద 487 చ॥గ॥ లేదా 409.08 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33.06 అడుగులు, ఇతరుల ఇల్లు (క్రాస్ బిట్), **పడమర:** 93.06 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 75.03 అడుగులు: ప్లాట్ నెం. 85 స్థలము, **దక్షిణం:** బిట్ క్రాస్‌లో ఉన్నందున కొలత లేదు మరియు సరిహద్దు లేదు.

రిజర్వు ధర : Rs. 32,38,000/-, EMD: Rs. 3,23,800/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599A, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 4: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 104 వద్ద 371 చ॥గ॥ లేదా 311.64 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 59.03 అడుగులు, ప్లాట్ నెం. 87 స్థలము, **పడమర:** 59.03 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 33 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 55.00 అడుగులు: ప్లాట్ నెం. 55 స్థలము, **దక్షిణం:** 56.03 అడుగులు, ఇతరుల ఇల్లు.

రిజర్వు ధర : Rs. 24,67,000/-, EMD: Rs. 2,46,700/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599B, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 5: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 122 వద్ద 208 చ॥గ॥ లేదా 174.72 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33.03 అడుగులు, ప్లాట్ నెం. 107 స్థలము, **పడమర:** 33.03 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 121 స్థలము, **దక్షిణం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 123 స్థలము.

రిజర్వు ధర : Rs. 13,83,000/-, EMD: Rs. 1,38,300/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599C, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 6: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 123 వద్ద 208 చ॥గ॥ లేదా 174.72 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33.03 అడుగులు, ప్లాట్ నెం. 107 స్థలము, **పడమర:** 33.03 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 122 స్థలము, **దక్షిణం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 124 స్థలము.

రిజర్వు ధర : Rs. 13,83,000/-, EMD: Rs. 1,38,300/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599D, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 7: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 124 వద్ద 280 చ॥గ॥ లేదా 235.20 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 44.06 అడుగులు, ప్లాట్ నెం. 105 స్థలము, **పడమర:** 56.00 అడుగులు, లే అవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 56.06 అడుగులు: ప్లాట్ నెం. 123 స్థలము, **దక్షిణం:** 57.06 అడుగులు, ఇతరుల ఇల్లు.

రిజర్వు ధర : Rs. 18,62,000/-, EMD: Rs. 1,86,200/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599E, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 8: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 125 వద్ద 273 చ॥గ॥ లేదా 229.32 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 40.09 అడుగులు, లేఅవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 53.00 అడుగులు, ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** 60.00 అడుగులు: ప్లాట్ నెం. 126 స్థలము, **దక్షిణం:** 61.03 అడుగులు, ఇతరుల ఇల్లు.

రిజర్వు ధర : Rs. 18,15,000/-, EMD: Rs. 1,81,500/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599F, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 9: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 134 వద్ద 220 చ॥గ॥ లేదా 184.80 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33 అడుగులు, లేఅవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 33.00 అడుగులు, ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** 60.00 అడుగులు: ప్లాట్ నెం. 135 స్థలము, **దక్షిణం:** 60 అడుగులు, ప్లాట్ నెం. 133 స్థలము.

రిజర్వు ధర : Rs. 14,63,000/-, EMD: Rs. 1,46,300/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599G, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 10: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 141 వద్ద 220 చ॥గ॥ లేదా 184.80 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 33 అడుగులు, లేఅవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 33.00 అడుగులు, ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** 60.00 అడుగులు: ప్లాట్ నెం. 142 స్థలము, **దక్షిణం:** 60 అడుగులు, ప్లాట్ నెం. 140 స్థలము.

రిజర్వు ధర : Rs. 14,63,000/-, EMD: Rs. 1,46,300/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599H, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 11: నివాస ఖాళీ స్థలము **ప్లాట్ నెం. 142 వద్ద 341 చ॥గ॥ లేదా 286.44 చ.మీ.** పాత తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట సబ్ రిజిస్ట్రీ, వేట్లపాలెం గ్రామ పంచాయతీ, వేట్లపాలెం గ్రామం తాలూకా, ఎస్.నెం. 393, ఎస్.నెం. 398/4, సర్వే నెం. 402/1బి, కాకినాడ డిటిసిపి ప్లాన్, సి.నెం. 10608/2013/ఆర్, రిఫరెన్స్ నెం. 460/2013, ధృవీకరించబడిన టిఎల్‌పి నెం. 37/2014 ఆర్, కాకినాడ డిటిసిపి ఆమోదించిన లేఅవుట్‌లో సరిహద్దులు: **తూర్పు:** 50.00 అడుగులు, లేఅవుట్ ప్లాట్స్‌లో 40 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** 52.03 అడుగులు, ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** 60.00 అడుగులు: ఇతరుల ఇల్లు, **దక్షిణం:** 60 అడుగులు, ప్లాట్ నెం. 141 స్థలము.

రిజర్వు ధర : Rs. 22,67,000/-, EMD: Rs. 2,26,700/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599I, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 12: ఎ-షెడ్యూల్: ఆంధ్రప్రదేశ్, కాకినాడ జిల్లా, కాకినాడ మునిసిపల్ ఏరియా, కాకినాడ, హెచ్/ఓ: ప్రతాప్‌నగర్, సూర్యారావుపేట, బ్లాక్ నెం.64, కాకినాడ సబ్ రిజిస్ట్రీ పరిధిలో వార్డు నెం. 29, పాత సర్వే నెం. 115, కొత్త సర్వే నెం. 95/3, దగ్గర డోర్ నెం. 64-8ఎ-6/4 ఆ మొత్తం భాగం 843 చ.గ.లు లేదా 704.83 చ.మీ.ల విస్తీర్ణంలో ఉంది. **సరిహద్దులు: తూర్పు:** 63 అడుగులు లేదా 19.20 మీ. - 60 అడుగుల వెడల్పు రోడ్డు. **పడమర:** 63 అడుగులు లేదా 19.20 మీ. : కోడి లక్ష్మి నారాయణ మరియు ఇతరుల స్థలము, **ఉత్తరం:** 120.6 అడుగులు లేదా 36.73 మీ - 33 అడుగుల వెడల్పురోడ్డు, **దక్షిణం:** 120.6 అడుగులు లేదా 36.73 మీ శ్రీ తుమ్మలపల్లి అప్పారావు మరియు ఇతరుల స్థలము. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల, స్థలము యొక్క మొత్తం విస్తీర్ణం 843 చ.అ., దీనిలో విభజించబడని మరియు పేర్కొనబడని వాటా 42.15 చ.అ.లు లేదా 35.24 చ.మీ. **బి-షెడ్యూల్:** పైన పేర్కొన్న షెడ్యూల్-ఎ స్థలములోని 'మెగా రెసిడెన్సీ' అపార్ట్‌మెంట్‌లోని 1090 చ.అ.ల (సాధారణ ప్రాంతాలు మొదలైనవి) బిల్ట్-అప్ ఏరియాతో రెండవ అంతస్తులోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.ఎస్-3, సరిహద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఫ్లాట్‌నెం. ఎస్-4, **దక్షిణం:** ఓపెన్ టు స్కై.సి-షెడ్యూల్: 'మెగా రెసిడెన్సీ' అనే పేరుగల అపార్ట్‌మెంట్‌లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో 110 చ.అ. విస్తీర్ణంలో కార్‌పార్కింగ్ ప్రాంతం, పైన పేర్కొన్న ఎ-షెడ్యూల్‌లో పేర్కొన్న సరిహద్దులు లోపల. పైన పేర్కొన్న సరిహద్దులలో అన్ని ఫిట్టింగ్‌లతో కూడిన ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ మీటర్, సాధారణ మార్గాలతో డిపాజిట్‌తో పాటు, అన్ని సౌలభ్య హక్కులు మొదలైనవి. తూర్పు:

రిజర్వు ధర : Rs. 38,50,000/-, EMD: Rs. 3,85,000/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB006421204673, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 13: రెసిడెన్షియల్ ఖాళీ స్థలము, **ప్లాట్ నెం. 77 నందు గల 350 చ.గ.లు లేదా 292.64** చ.మీ., కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్ రిజిస్ట్రీ, రమణయ్యపేట గ్రామ పంచాయతీ, రమణయ్యపేట గ్రామం, సర్వే నెం.15 మరియు సర్వే నెం.18, ఎల్‌పి నెం. 631/85 నకు సరిహద్దులు: **తూర్పు:** 45 అడుగులు లేదా 13.72 మీ ప్లాట్ నెం.86 లోని స్థలము, **పడమర:** 45 అడుగులు లేదా 13.72 మీ, 60 అడుగుల వెడల్పు రహదారి, **ఉత్తరం:** 70 అడుగులు లేదా 21.31 మీ, ప్లాట్ నెం.78 లో ఐటెంనెం.2 స్థలము, **దక్షిణం:** 70 అడుగులు లేదా 21.31 మీ, ప్లాట్ నెం.76 స్థలము.

రిజర్వు ధర : Rs. 83,00,000/-, EMD: Rs. 8,30,000/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599K, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

ఆస్తి 14: రెసిడెన్షియల్ ఖాళీ స్థలము, **ప్లాట్ నెం. 78 నందు గల 350 చ.గ.లు లేదా 292.64** చ.మీ., కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం సబ్ రిజిస్ట్రీ, రమణయ్యపేట గ్రామ పంచాయతీ, రమణయ్యపేట గ్రామం, సర్వే నెం.15 మరియు సర్వే నెం.18, ఎల్‌పి నెం. 631/85 నకు సరిహద్దులు: **తూర్పు:** 45 అడుగులు లేదా 13.72 మీ ప్లాట్ నెం.85 లోని స్థలము, **పడమర:** 45 అడుగులు లేదా 13.72 మీ, 60 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 70 అడుగులు లేదా 21.31 మీ, ప్లాట్ నెం.79 లో స్థలము, **దక్షిణం:** 70 అడుగులు లేదా 21.31 మీ, ప్లాట్ నెం.77 లోని ఐటెం నెం.1 స్థలము. అన్ని సౌలభ్య హక్కులతో.

రిజర్వు ధర : Rs. 83,00,000/-, EMD: Rs. 8,30,000/- తేదీ :21.01.2026, ఇ-వేలం సమయం : 10 AM TO 4PM, ఆస్తి ID నెం.: IDIB06707367599L, ముందస్తు భారం : NIL, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: Rs.10,000/-

బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వెబ్‌సైట్ (**https://www.ebkray.in**) ని సందర్శించాలని సూచించారు. ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి సాంకేతిక సహాయం కోసం దయచేసి **8291220220** కి కాల్ చేయండి. నమోదు స్థితి మరియు ఇఎండి స్థితి కోసం దయచేసి **support.ebkray@psballiance.com** కు ఇమెయిల్ చేయండి. ఆస్తి వివరాలు మరియు ప్రాపర్టీ యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సందర్శించండి: **https://www.ebkray.in** మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి **పిఎస్‌బి రిలయన్స్ అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్**ను సంప్రదించు నెం. **8291220220. https://www.ebkray.in తో వెబ్‌సైట్‌లో ఆస్తికోసం వెతుకుతున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నంబర్‌ను ఉపయోగించాలని బిడ్డర్లు సూచించడ్డారు.**

ప్రదేశం: కాకినాడ, తేదీ: 16.12.2025 | **సంప్రదించండి: 1. కె. శంకరరావు - 9705021291, 2. డి. రాజేష్ - 9908124506** | **Sd/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్**

పంచాయతీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర - మామిడికుదురు : గ్రామ పంచాయతీ అధికారులు పారిశుధ్యం నిర్వహణా పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డిపిఓ శాంతాలక్ష్మీ సూచించారు..శనివారం నగరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో 150 పంచాయతీల్లో 90 శాతం పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉందన్నారు. మిగిలిన చోట్ల కూడా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం పై పారిశుధ్య కార్మికులకి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ బొజ్జి రాజు, డిప్యూటీ ఎంపిడిఓ అడబాల శ్రీనివాసరావు, సర్పంచ్ రమణకుమారి, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు జాలెం సుబ్బా రావు, వార్డు మెంబర్లు కోళ్ల సురేష్ బాబు, మొల్లేటి శ్రీనివాస్, సెక్రటరీ కూనపరెడ్డి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - అమలాపురం : స్థానిక బివిసి ఇంజనీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించబడింది. కళాశాల చైర్పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 85 యూనిట్ల రక్తాన్ని కళాశాల బీటెక్ విద్యార్థినీ, విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ శిబిరం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఉన్నత భారత అభియాన్, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు అమలాపురం హెచ్డిఎఫ్సి బ్యాంక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్పర్సన్ డాక్టర్ బోనం కనకదుర్గ, ప్రిన్సిపాల్ డాక్టర్ డి మహేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ ప్రవీణ్, కళాశాల కార్యనిర్వహణ అధికారి ఏవైఆర్వి ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్టీ నాయుడు, రెడ్ క్రాస్ సొసైటీ కో ఆర్డినేటర్ జే ఆంజనేయులు, హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఆపరేషన్ మేనేజర్ పి శివరామ్, వివిధ శాఖాధిపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన నిర్వాహకులను, రక్తదాతలను, సేవా సంస్థలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బోనం కనకయ్య అభినందించారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు పండ్లు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

స్వామిత్వ కార్యక్రమంపై గ్రామ స్థాయి సమావేశం

విశాలాంధ్ర - మామిడికుదురు : స్వామిత్వ సర్వే అనేది గ్రామీణ ప్రాంతాల్లోని నివాస స్థలాల యాజమాన్య హక్కులను స్పష్టంగా గుర్తించి, డ్రోన్ టెక్నాలజీతో మ్యాపింగ్ చేసి, ఆస్తి కార్డులు జారీ చేసే ఒక కేంద్ర ప్రభుత్వ పథకం అని మామిడికుదురు ఎంపిడిఓ జీ భవాని అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో స్వామిత్వ కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఆస్తి హక్కుల స్పష్టత, ఆస్తిని ఆర్థిక ప్రయోజనాలకు వాడుకునే అవకాశం కల్పిస్తూ, వివాదాలను తగ్గించి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడు తుందన్నారు. గ్రామాల్లో దశాబ్దాలుగా యాజమాన్య హక్కులు లేని ఆస్తులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడం, ఆస్తి కార్డుల ద్వారా ఆస్తులను బ్యాంకులలో తాకట్టు పెట్టి రుణాలు పొందే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమం వల్ల గ్రామాల్లోని ప్రజలకు తమ ఆస్తులపై పూర్తి హక్కులు లభించి, ఆస్తుల వివాదాలు తగ్గుతాయి మరియు ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయనీ, గ్రామ స్థాయి అధికారులు ఈ కార్యక్రమంపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అడబాల శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు దీపాటి సురేష్, కూనపరెడ్డి సురేష్ కుమార్, గుత్తుల వాసు, డి కృష్ణాజీ, రేకపల్లి యేసుబాబులు, గెద్దం కిరణ్ ప్రకాష్, సీహెచ్ చైతన్య కృష్ణ, ఎస్ నాగమణి, పి సత్యనారాయణ, భవాని, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏఓఐ 22వ వ్యవస్థాపన దినోత్సవం

విశాలాంధ్ర - అమలాపురం : ఎల్ఐసి ఏఓఐ యూనియన్ 22వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం ఎల్ఐసి కార్యాలయం దగ్గర ఏఓఐ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు అయినవిల్లి నాగేంద్ర కుమార్ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేసి కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమండ్రి డివిజన్ అధ్యక్షుడు వీరభద్ర రావు విచ్చేసి ఎల్ఐసి 2003 సంవత్సరంలో కేరళలో యూనియన్ ప్రారంభమై దినదినాభివృద్ధి చెంది 22 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా 22 ఏళ్లలో సాధించిన విజయాలను యూనియన్ గొప్పతనాన్ని భవిష్యత్తులో చేపట్టిపోయే కార్యక్రమాలను ఆయన క్లుప్తంగా వివరించారు. మరో ముఖ్య అతిథిగా బ్రాంచ్ మేనేజర్ కే సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ 22వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎల్ఐసిలో వచ్చిన పెను మార్పులు, ఎల్ఐసి నూతన పథకాలు సాధించిన విజయాలను ప్రత్యేకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ జి వినాయకరావు, ట్రెజరర్ డి శివ స్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేత వీరస్వామి, సౌత్ సెంట్రల్ జోన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై ఆదినారాయణ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్ లంకేశ్వరుడు, డివిజన్ ఈసీ మెంబర్ ఎం దుర్గా శ్రీనివాస్ గౌడ్, అధికారపు బాబ్జి, మద్ద సత్యనారాయణ, కోరుమిల్లి మధు, బొక్క వెంకటేశ్వరావు, మట్టపర్తి ఏసుదాస్, డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు మురళి రాజు పరామర్శ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళి కృష్ణంరాజు శనివారం పర్యటించారు. స్థానిక పార్టీ నాయకులకు, కార్యకర్తలతో కలిసి పలు కుటుంబాలను పరామర్శించడంతో పాటు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని గజ్జనపూడి గ్రామానికి చెందిన చంద్రాడ ఆశీర్వాదం ఇటీవల అకాలంగా మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆశీర్వాదం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపి ట్రస్ట్ నుండి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొల్లి వీరబాబు, అనకాపల్లి నూకరాజు, చంద్రాడ రాజు, వైస్ ప్రెసిడెంట్ చంద్రాడ అర్జునుడు, చంద్రాడ అచ్చుత్, గమ్మల నాగేశ్వరరావు, కొండంపూడి అబ్బాయి, నానిపల్లి చంటి, బొల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : చర్చికి పెయింటింగ్ వేస్తూ ఒక వ్యక్తి కాలుజారి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే కాకినాడ జగన్నాధపురంకు చెందిన పలివెల సతీష్(40). ఉప్పాడ గ్రామ పంచాయతీ సుబ్బంపేట సమీపంలో ఒక చర్చికి రెండు రోజులుగా చర్చికి పైన పెయింటింగ్ వేస్తూ కాలుజారి కింద పడిపోయాడు. దీంతో హుటాహుటిన కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. సతీష్ కాలు విరిగిపోయి తీవ్ర గాయాలయ్యాయి అని కాకినాడ తరలించాలని అక్కడ వైద్యులు తెలిపారు. 108కి ఫోన్ చేయగా కాస్త ఆలస్యం అవుతాది అనడంతో ఆటో పై కాకినాడ ఆసుపత్రికి తరలించారు.

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి

విశాలాంధ్ర - పెదపూడి : పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వైసిపి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజలకు మరింత విస్తృతంగా చేరవేయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సూచించారు. శనివారం పెదపూడి మండలం కైకవోలు పార్టీ గ్రామ కన్వీనర్గా నియమితులైన నీలం వీరవెంకట సత్యనారాయణ (సత్తిబాబు), మాజీ ఎమ్మెల్యే సత్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల కన్వీనర్ గుత్తుల రమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, మండల కార్యదర్శి దాట్ల శివాజీ రాజు, పంచాయతీ విభాగ కార్యదర్శి నూనె రామచంద్ర రావు, తిమ్మరాజు తదితరులు ఉన్నారు.

సొంత ఆదాయం వనరుల పెంపుదలకు కృషి చేయాలి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సొంత ఆదాయ వనరులు పెంపుదలకు కృషి చేయాలని ఎంపీడీవో లక్ష్మీరెడ్డి కోరారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలలో ఆదాయ వరునులను గుర్తించి కృషి చేయాలని తెలిపారు. అనంతరం సాంకేతిక వ్యూహాల వంటి వాటిపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గోవిందరాజులు, ఏవో చలమయ్య తదితరుల అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
డా॥ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

పోలియో నిర్మూలనకు
నేడు పల్స్ పోలియో

విశాలాంధ్ర - రామచంద్రపురం : పోలియో వ్యాధి నిర్మూలనకు భారత ప్రభుత్వం పల్స్ పోలియో ప్రోగ్రామ్‌లో భాగంగా, 21 డిసెంబర్‌న రాష్ట్రవ్యాప్తంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టింది. కొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 22బూత్‌లు, 44టీమ్‌లు గాను 1964(0-5 సంవత్సరాల) పిల్లలకు పోలియో నివారణ చుక్కలు వేయడం జరుగు తుదని గొల్లపాలెం పిహెచ్‌సి అధికారి తెలిపారు. అనంతరం పిహెచ్‌సి అధికారి మాట్లాడుతూ ప్రజలందూ సహకరించి తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించవలసినదిగా కోరారు. పోలియో వ్యాధి నుండి పిల్లలను రక్షించడంలో ప్రజల సహకారం కూడా ఎంతో కీలకమని అదే విధంగా పోలియో చుక్కలు సురక్షితమైనవి , ప్రభావవంతమైనవి అని తెలిపారు.

మహిళా విద్యకు ఆద్యురాలు సావిత్రిబాయి పూలే

- నూతన గురుకుల పాఠశాల భవనానికి కృషి

- మంత్రి సుభాష్

విశాలాంధ్ర - రామచంద్రపురం : మహిళా విద్యకు సావిత్రిబాయి పూలే ఆద్యురాలని, ఆమె జీవితం ప్రతి మహిళకు ఆదర్శమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం రామచంద్రపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని మంత్రి సూచించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో పెను మార్పులు, సంస్కరణలు తీసుకు వచ్చారని ప్రశంసించారు. గత హాస్టల్ బిల్డింగ్‌లో ఉన్న విద్యార్థి నులు అవస్థలు చూసి రామచంద్రపురంలోని ఒక ప్రైవేట్ బిల్డింగు విద్యార్థులను తరలించి సహాయం చేసిన మంత్రికు విద్యార్థులు, సిబ్బంది ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని, వారిలో దాగివున్న కళలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. హాస్టల్‌లో విద్యా ర్థులకు అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు కళ్యాణి, మధులత, అనిత ఆటస్థలం, మరుగుదొడ్లు, హాస్టల్ నూతన భవనం, మున్సిపల్ త్రాగునీరు అందిం చాలని కోరారు. స్పందించిన మంత్రి ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఎంఈఓలు వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, గొల్లపల్లి కృష్ణ, ప్రిన్సిపల్ జె శైలజ, వైస్ ప్రిన్సిపల్ రేణుక దేవి, కొమరిన వీర్రాజు, కొండపల్లి విశ్వతేజ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గురుకుల పాఠశాల అభివృద్ధికి హామీ ఇచ్చిన మంత్రి సుభాష్‌ను సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు.

బాణాపురం మైనర్ బాలిక కేసుపై ఎమ్మెల్యేకు వినతిపత్రం

విశాలాంధ్ర - ఐ పోలవరం : ఐ పోలవరం మండలం, బాణాపురం మైనర్ బాలిక అత్యాచారం కేసులో నిందితుడు రాయపురెడ్డి సత్యవెంకట క్రిష్ణ అలియాస్ బాబికి 40 రోజుల్లో బెయిల్ రావడాన్ని నిర సిస్తూ పిడియస్‌యూ, డిబియంయస్ నాయకులు ఎమ్మెల్యేకు పలు వినతులతో కూడిన పత్రాన్ని అంద జేశారు. రాయవరపురెడ్డి బాబీ బెయిల్‌పై వచ్చి బాధితుల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడనీ అన్నారు. పాప స్కూల్‌కి వెళ్ళడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బాధిత కుటుంబం వాపోతున్నారని ఎమ్మెల్యేకు తెలిపారు. ఇలాంటి సభ్యసమాజం ఉలిక్కి పడే కేసులో 40 రోజుల్లో బెయిల్ అంటే చాలా దారుణమని ఇది ముమ్మాటికి పోలీసుల వైఫల్యం ఉందన్నారు. ప్రభుత్వ పరంగా కార్మికశాఖ మంత్రి సుభాష్, ఎంపి హరీష్ మాధుర్ ప్రకటించిన 5లక్షలు ఎక్స్ గ్రేషియా, ఇండ్ల స్థలం, ఇల్లు, బాధితురాలి తల్లికి ప్రభుత్వ ఉద్యోగం వెంటనే మంజూరు చేయాలనీ తెలిపారు. బాధితులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ఇంత ఆలస్యం చేస్తే వాళ్ళు కేసు పరంగా ఎలా ముందుకు వెళ్తారు. బాధితులు అంటూ సంఘ నాయకులు ఎమ్మెల్యేకు విన్న వించారు. రాయపు రెడ్డి బాబికి బెయిల్ రద్దు చేసేలా చర్యలు తీసుకుని, ప్రభుత్వం ప్రకటించిన రాయితీలు బాధితులకు అందజేయాలని పిడిఎస్‌యు, డిబిఎంఎస్ సంఘాల ప్రతినిధులు రేపు తిరుపతిరావు, కొంకి రాజమణి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.

వాడపల్లి వెంకన్న సన్నిధిలో హెల్మెట్‌పై అవగాహన

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలంలో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే దిశగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం పార్కింగ్ ఆవరణలో హెల్మెట్ అవగాహన సమావేశాన్ని ఆత్రేయపురం మండలం ఎస్సై రాము ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాము మాట్లా డుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణా పాయాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో తల గాయాలే మరణాలకు ప్రధాన కారణ మని, సరైన నాణ్యత కలిగిన హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణరక్షణ సాధ్యమవుతుందని వివరించారు. పోలీస్ సిబ్బంది వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహ నం నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని, లైసెన్స్, వాహన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచనలు చేశారు. అలాగే, కుటుంబ సభ్యుల భద్రత దృష్ట్యా చిన్నపిల్లలు, మహిళలు సహా ప్రతి ద్విచక్ర వాహన ప్రయాణికుడు హెల్మెట్ ధరించాలనే అంశాన్ని స్పష్టంగా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగి, ప్రమాదాల సంఖ్య తగ్గుతుందని పోలీస్ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

వాడపల్లి వెంకన్న దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్‌రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. మజ్జిగ, ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని శనివారం ముందుగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ తీసుకున్న రక్షణ చర్యలు, పార్కింగ్, మాడవీధులు, క్యూలైన్లను పరిశీలించారు. అనంతరం దేవస్థానం అధికారులు వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు దగ్గరుండి ఏర్పాట్లు చేశారు.

బౌరువాక గ్రామాన్ని బంగారు వాకగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : బవురువాక గ్రామాన్ని ప్రభుత్వం ఆంధ్ర కాశ్మీర్‌గా తీర్చి దిద్దాలని పిఠాపురం విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. మండలంలోని బవురువాక గ్రామంలో శనివారం ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించారు. అష్టమ పీఠాధిపతి మొహిద్దీన్ భాషా సంస్మరణ దినోత్సవం సదస్సులో ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ప్రకృతి ఎంతో మహోన్నతమైనదని, జంతువులను హతమార్చడం, చెట్లను నరకడం వల్ల మానవ జీవన విధానానికి నష్టం వాటిల్లుతుందని వీటి కోసం మొహిద్దీన్ భాషా 50 ఏళ్ల క్రితం బవురువాక గ్రామంలో నడయాడారన్నారు. ప్రజల సకరాయర్థం వైద్య, ఆరోగ్య, వసతలకోసం ఎంతో కృషి చేశారన్నారు భగవంతుని దర్శించుకుని ప్రతి ఒక్కరూ ప్రేమ, సేవా, దయా గుణాలను అలవచ్చుకోవాలని ఉమర్ ఆలీషా బోధించారు. ఆ సమావేశంలో ఉమర్ ఆలీషా సోదరులు హుస్సేన్షా, అహ్మద్ అలీషాలు ప్రసంగించారు. అలాగే బవురువాకకు చెందిన గ్రామ పెద్దలు నంద అప్పారావు, పట్టం అప్పారావు, గోసుల రమణ, దొడ్డి మంగాయమ్మలు మాట్లాడుతూ బవురువాక గ్రామ ప్రజలకు భోజన వసతి, రామాలయం వంటి సౌకర్యాలు కల్పించాలని ఆంధ్ర పబరిమలై వ్యవస్థాపకులు కూసుమంచి శ్రీనివాస్, పాకాల చిన్నాబ్బాయి ప్రసంగించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

జాతీయ రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలి

- సీపీఐ మండల కార్యదర్శి కర్రి రామిరెడ్డి

విశాలాంధ్ర - రావులపాలెం : అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గౌతమి గోదావరి పాత బ్రిడ్జి వద్ద నుండి ఇరువైపులా ఆక్రమణలు తక్షణమే తొలగించాలని మండల సీపీఐ సెక్రటరీ కర్రి రామిరెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు మేరకు ఇటీవల ఎన్‌హెచ్ఏ బృందం, రావులపాలెం రెవెన్యూ అధికారులు ఇటీవల గౌతమి గోదావరి పాత బ్రిడ్జి వద్ద నుండి లక్ష్మీ పోలవరం మలుపు వద్ద వరకు జాతీయ రహదారి ఇరువైపులా ఆక్రమణలు తొలగించేందుకు మార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై ఇరువైపులా ఉన్న ఆక్రమణదారులకు కొంత మందికే నోటీసుల మీద సంతకాలు చేయాలని ఎన్‌హెచ్ఏ అధికారులు వస్తున్నారని అయితే గౌతమి గోదావరి పాత బ్రిడ్జి వద్ద నుండి ఇరువైపులా ఆక్రమణలు తక్షణమే తొలగించాలన్నారు. ఆలాగే ఆక్రమణలు తొలగింపులో ఎటువంటి రాజకీయ నాయకుల వత్తుళ్లకు తలొగ్గకుండా ఏకపక్షంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాన్సీ లక్ష్మీ బాయి మహిళా సంఘ రావులపాలెం మండల అధ్యక్షులు కర్రి రోజా, గొలుగూరి కృష్ణ రెడ్డి, కర్రి సత్యనారాయణ రెడ్డి, కర్రి సత్తిరెడ్డి, కర్రి పోతా రెడ్డి, కుంపట్ల శ్రీమూర్తులు, దొమ్మేటి వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పరిశుభ్రత పెంపొందించేందుకే 'ముస్తాబు'

విశాలాంధ్ర - సామర్లకోట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యా సంస్థల్లో ముస్తాబు పేరిట ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిందని, విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుండి వ్యక్తిగత పరిశుభ్రత మంచి ఆరోగ్య అలవాట్లు కోసం ముస్తాబు అనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు. శనివారం స్థానిక పిఎంశ్రీ మున్సిపల్ హైస్కూల్ అయోధ్య రామ పురంలో హెచ్ఎం తోటకూర సాయిరామ కృష్ణ ఆధ్వర్యంలో ముస్తాబు కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప పాల్గొని ప్రారంభించారు. తమ కూటమి ప్రభుత్వం ప్రతి వ్యక్తి ప్రగతికి ప్రత్యేక దృష్టితో కొత్త పథకాల అమలు చేస్తుందని పేర్కొన్నారు. స్కూల్‌లో జరుగు తున్న నో బ్యాగ్ డే, కంప్యూటర్ ల్యాబ్, కంప్యూటర్ విద్య, 100 రోజుల ప్రత్యేక ప్రణా ళిక, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశా లపై సమీక్ష చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యా ర్థులు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. ప్రతి కార్యక్రమాన్ని అం దరినీ సమ న్వయం చేసుకొంటూ చక్కగా నిర్వహిస్తున్న హెచ్ఎంను ప్రశంసించారు. కార్యక్రమంలో ఏంఈఓ వై శివరామ కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య, స్థానిక కౌన్సిలర్ బలుసు శ్రీని వాసు, నాయకులు బాబు, బడుగు శ్రీకాంత్, అడ బాల కుమార స్వామి, గోలి వెంకట అప్పా రావు చౌదరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ భగ వాన్, హెచ్ఎం సాయిరామకృష్ణ, విజయ లక్ష్మి, టీచర్లు ఎన్ హరనాథ్, కేజీ భవాని, పద్మావతి, నిర్మల, బ్రహ్మానందం, కంప్యూ టర్ ఫ్యాకల్టీ జ్యోతి పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి రత్నమణి, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలోని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా అధికారులు అందరు మానవహారం చేపట్టి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జిల్లా అంతటా సక్రమంగా నిర్వహిస్తామన్నారు. పర్యావరణంలో అవకాశాలు-స్వయం ఉపాధి వ్యవస్థాపకత, పర్యావరణ రంగంలో అవకాశాలు అనే ప్రత్యేక అంశంతో ఈనెల స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేట్టినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ, వికాస, డ్వామా సిబ్బంది, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల అధిపతులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సిఆర్ఎంటిల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కాకినాడ సిటీ : బి క్లస్టర్ విధానాన్ని రద్దుచేసి, మినిమం టీమ్ స్కేల్ అమలు చేయాలని డిమాండ్. కాకినాడ, కచేరిపేట సమగ్ర శిక్షలో పనిచేసే సిఆర్ ఎంటీలు బి కస్టర్ విధానాన్ని రద్దు చేయా లని, ఎంటీఎస్ అమలు చేయాలని కోరుతూ 22వతేది తలపెట్టిన చలో విజయవాడకు సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుం దని జేఏసీ చైర్మన్ చంటి బాబు, సెక్ర టరీ నాగమణి పత్రిక ప్రక టన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సిఆర్ ఎంటీలను స్థానికత ఆధారంగా ఉద్యో గంలోనికి తీసుకుని, ఇప్పుడు కొత్తగా బి క్లస్టర్ పేరుతో క్లస్టర్ రిసోర్స్ మొబైల్ టీచర్ల పరిధిని పెంచి, మిగిలిన వారిని ఇతర జిల్లాలకు ట్రాన్ఫర్లు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఆరుసంవత్సరాల నుండి వేతనాలు పెంచకపోయినా సర్దు బాటు చేసుకుని ప్రభుత్వ పాఠశాలల స్థాయిని పెంచుతున్న సిఆర్ఎంటిలను ట్రాన్స్‌ఫర్ల పేరుతో వేధించడం మానుకోవాల న్నారు. తక్షణం సమగ్ర శిక్షలో పనిచేసే అన్ని డిపార్ట్మెంట్ ఉద్యోగు లకు హెచ్ఆర్ పాలసీ లేదా మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వాటా 40% నిధులు కేటాయించి పీఆర్సీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులకు వేతనాలు చెల్లించకపోతే విస్తృత పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు.

కరపలో స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర - కరప : కరప గ్రామ పంచాయతీ నందు డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాస రావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించ బడింది. తడి చెత్త పొడి చెత్త సెగ్రిగె షన్, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలకు, షాపుల యజమానులకు అవగాహన కల్పించడం జరిగింది. పర్యావరణంలో ప్రయోజనాలు అనే నినాదంతో ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించడం జరిగించారు. అనంతరం కరప దుర్గమ్మ గుడి వద్ద మానవహారం నిర్వహించి తడి పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పై అవగాహన కల్పించారు. ఎంపిడిఓ జె శ్రీనివాస్ స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్రాలో పాల్గొన్నారు. మండల స్త్రంశం అధికారి కె శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఎం శివ రామ కృష్ణ, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, డ్వాక్రా యానిమేటర్లు, కూటమి నాయకులు యాళ్ల వీరవెంకటసత్యనారాయణ, పేపకాయల పవన్ కుమార్, భోగిరెడ్డి గంగాధర్ పాల్గొన్నారు.